



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 25 ఏప్రిల్ 2025 పేజీలు 13


# మురుగు.. పరుగు

- కాలం ఏదైనా కాలనీ మాత్రం బురదమయం
- డ్రైనేజీ వాటర్ కూడా ఇక్కడ..
- రోడ్డు మధ్యలో నీటి కుంట
- ప్రయాణం అందులో నుంచే..
- పట్టని ప్రజాప్రతినిధులు, అధికారులు




**గ్రేటర్ హైదరాబాద్ శివారు కాలనీల్లో మురుగు పరుగులు తీస్తోంది. కాలం ఏదైనా ఇక్కడ సివరేజీ సమస్యలు తప్పడం లేదు. వివిధ కాలనీల డ్రైనేజీ వాటర్ కూడా ఇవే కాలనీల్లోకి వస్తుండడంతో స్థానికులు సమస్యలతో సహవాసం చేయక తప్పడం లేదు. రోడ్డు మధ్యలో నీటి కుంట ఏర్పడగా, దానిని ఎవరూ పట్టించుకోకపోవడంతో అందులో నుంచే ప్రజల ప్రయాణం తప్పడం లేదు. గతంలోనూ ఈ ప్రాంతంపై పేపర్లలో వచ్చినా అధికారులు, ప్రజాప్రతినిధులకు చీమకుట్టినట్లు కూడా లేకపోవడం గమనార్హం...**




హయత్ నగర్, మేజర్ న్యూస్ః గ్రేటర్ హైదరాబాద్ శివారు ప్రాంతమైన హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బ్లడ్ బ్యాంక్ కాలనీ, వాసవీ కాలనీల ప్రజలు నిత్యం సమస్యలతో సహవాసం చేస్తూ రోజులు గడువుతున్నారు. స్థానికంగా డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, కరెంట్ సమస్యలు వారిని నిత్యం వెంటాడుతూనే ఉన్నాయి. పలుమార్లు ప్రజాప్రతిని ధులు, అధికారుల దృాఎష్టికి తీసుకువెళ్లి నా తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి సమస్యల వలయం నుంచి బ యట పడేయాలని వేడుకుంటు న్నారు. **మురుగు సమస్య ఫుల్...** బ్లడ్ బ్యాంక్ కాలనీ, వాసవీ కాలనీలను క్షేత్ర స్థాయిలో సందర్శిస్తే సమస్యలు వారిని చుట్టుముట్టా యనే విషయం తెలుస్తుంది. ముఖ్యంగా పైకాలనీ నుంచి వచ్చే డ్రైనేజీ వాటర్ ఈ కాలనీల్లోని ఖాళీ ప్రదేశాలకు వచ్చి నిలుస్తుండడంతో దోమలు నిద్రలేకుండా చేస్తున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటే సాహసాలు చేస్తూ మురుగు కాల్వలను దాటుకుంటూ వెళ్లాల్సిన దుస్థితి నెలకొన్నది. **రోడ్డుపైనే నీటి కుంట..** డ్రైనేజీ వాటర్ అంతా చేరి రోడ్డుపైనే నిలుస్తోంది. ముఖ్యంగా హయత్ నగర్ నుంచి కుంట్లూరు వెళ్లే రోడ్డు నుంచి విజయవాడ హైవేకు ఈ కాలనీల గుండా రోడ్డు ఉన్నది.


మిగతా 2లో


# అభివృద్ధే లక్ష్యం

## పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంను అనిరంగల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దు తా అని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 1, ఆల్విన్ కాలనీ ఫేస్ 2, తులసి నగర్, శ్రీ తులసి నగర్, కాకతీయ నగర్, చంద్రమ్మ బస్తి, పంచమి కాలనీ, ఉజ్జయిని మహంకాళి నగర్ కాలనీలలో రూ. 2 కోట్ల 8 లక్షల 50 వేల రూపాయల అంచ నావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడు తూ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజ కవర్గం కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నానని అన్నారు. సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుం దని తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలి ంగంపల్లి నియోక జకర్గంను అన్ని రంగా లలో అభివృద్ధి పనులు జరుగుతున్నా య న్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్ప నకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణా లతో చేపట్టాలని కోరారు . పనుల్లో జాప్యం లేకు ండా త్వరిత గతిన పనులు పూర్తి


మిగతా 2లో


## రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు పోతే

# రాష్ట్రంలో యుద్ధమే

- జీవో జారీ చేసి ఎన్నికలకు వెళ్లాలి
- రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్రాలకు ఉంది
- వెయ్యి మంది ఆమరణ దీక్ష జరిపేందుకు సిద్ధం
- రిజర్వేషన్లు పెంపుపై రేవంత్ కుట్రలు మారాలి
- బీసీలు అంటే చిన్న చూపా... ఖబర్దార్
- ప్రధాన పోస్టులు బీసీ అధికారులకు ఇవ్వడం లేదు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆగ్రహం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీల 42% రిజర్వేషన్ల పెంపుపై రేవంత్ కుట్రలు మానుకోవాలని, జీవో జారీ చేసి ఎన్నికలకు వెళ్లాలని లేకుంటే రాష్ట్రంలో యుద్ధమే జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హెచ్చరి ంచారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ అధ్యక్షతన బీసీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్ కృష్ణయ్య ముఖ్యఅ తిథిగా హాజరై మాట్లాడారు. రిజర్వేష న్లను పెంచుకునే అధికారం


మిగతా 2లో

సూర్య
www.suryaa.com



# సామాజిక సేవ ప్రతి ఒక్కరి బాధ్యత

● ఒక మనిషి రక్తం ముగ్గురు ప్రాణాలకు రక్షణ ● రక్తదానం చేద్దాం - ప్రాణదాతలుగా నిలుద్దాం ● 27 బ్లడ్ డొనేషన్ క్యాంప్‌కు తరలిరండి రక్త దానం చేయండి ● అన్ని వర్గాల యువతకు సామాఇక కార్యకర్త చేపూరి శంకర్ విజ్ఞాప్తి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃమదర్‌థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ 16వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 27వ తేదీన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో వైదేహినగర్‌లో నిర్వహిస్తున్న బ్లడ్ డొనేషన్ క్యాంప్‌లో అన్నివర్గాల యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేయాలని మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ చైర్మన్, సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ కోరారు. దేశంలో రోజుకు తలసేమియా బాధితులు 12 వేల మంది బ్లడ్ అందకపోవడతో మరణిస్తున్నారని వారి ప్రాణాలను కాపాడడానికి ప్రతి ఒక్కరు రక్త దాతలు కావాల్సిన అవసరం ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు. రాజకీయ నాయకులు, వ్యాపారులు, మేధావులు, ఉద్యమకారులు, సామాజిక సేవకులు, కాలనీల వాసులు, విధ్యార్డులు పాల్గొని రక్తదానం చేయాలని కోరారు. సామాజిక సేవ అంటే సామాజిక బాధ్యత లఅని ఒక మనిషి రక్తం ముగ్గురు ప్రాణాలను కాపాడుతుందని, రక్తదానం ఉన్న తృప్తి ప్రపంచంలో ఎక్కడా లేదని ఈ సందర్భంగా చేపూరి శంకర్ తెలిపారు.

# పేదల పెన్నిధి... ముఖ్యమంత్రి సహాయ నిధి

కొంపల్లి మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట పెన్నిధిగా మారింది. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం ఆపన హస్తంలా ఆదుకుంటుంది. గురువారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన దాదావు 60 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.21.41 లక్షల రూపాయల విలువగల చెక్కులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకురాలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం సహాయనిధి ఒక వరమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు కె. ఎం.గౌరిష్, జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, రఫీ, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు ఎత్తరి మారయ్య, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, గుమ్మడి మధుసూదన్ రాజు, గుబ్బల లక్ష్మీనారాయణ, అడ్వకేట్ కమలాకర్, సిద్దిక్, కుంట సిద్ధిరాములు, నదీం రాయ్, తెలంగాణ సాయి,



ఇబ్రహీం ఖాన్, నవాబ్ భాయ్, కూన వెంకటేష్ గౌడ్, సుధాకర్ గౌడ్, యేసు, ఇస్మాయిల్, చెట్ల వెంకటేష్, బస్వరాజ్, సదానంద్ చారి, మధు, నార్లకంటి బాలయ్య, ఆంజనేయులు, వెంకటేష్, ప్రసాద్, రంజాన్, మహిళా అధ్యక్షురాలు సంధ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెహల్ గావ్‌లో హిందూ టూరిస్ట్‌లపై జరిపిన అమానవీయ డాడిని నిరసిస్తూ నాంపల్లి క్రిమినల్ కోర్టులో నిరసన ర్యాలీ



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : జమ్మూ కాశ్మీర్ లోని పహెల్ గావ్ లో అమాయక హిందూ పర్యాటకు లపై విచక్షణ రహితం గా కాల్పులు జరిపిన అమానుష సంఘటన ను నిరసిస్తూ నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ ని కోర్టు ఆవరణలో నిర్వహించారు. వందలాది మంది న్యాయవాదులు క్యాండిల్ ను చేత బుని తమ నిరసన ను వ్యక్తం చేస్తూ, అమరులైన వారి ఆత్మ కు శాంతి కలగాలని ప్రార్ధించారు. దేశ సమైక్యత ను ప్రతిబింబిస్తూ త్రివర్ణ పతాకాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే. రవి కిషోర్, ప్రధాన కార్యదర్శి ఎన్వి. రమణ గౌడ్ లు మాట్లాడుతూ పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు అమాయకు లైన యాత్రికులను ఉచకోత కోయడం అమానుషం అని అగ్రహం వ్యక్తం చేశారు. కేవలం అమాయకులైన హిందువుల ను లక్ష్యం గా చెసుకుని ఇలాంటి దాడులు చేసి దేశం లో అంతర్గత కాళహలను చెయాలనుకుని ఇలాంటి దాడులకు పాక్ పాల్పడిందని, కానీ ఇలాంటి చర్యలకు బేదిరేది లేదని అన్నారు. ఇలాంటి సమయం లోనే ప్రజల్లో సమైక్య తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దాడులకు పాల్పడిన ఉగ్రవాదుల ను తుద ముట్టించడం ద్వారా నే దాడుల లో అమరులైన వారికీ అందించే అసలైన నివాళులు అని వారు అన్నారు. ర్యాలీ కార్యక్రమం లో అసోసియేషన్ సభ్యులు ఉపాధ్యక్షులు జి. చంద్ర మోహన్, డి. రవీందర్, సంయుక్త కార్యదర్శి హెచ్. అసూర్య, గ్రంధాలయ కార్యదర్శి కె. స్రవంతి, కోశాధికారి కే. రవీందర్ నాయక్ న్యాయవాదులు గంప వెంకటేష్ , హనీఫ్ ఖాన్, అమర్ గుప్త , రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా బిఎన్‌రెడ్డినగర్ శివారు కాలనీల వాసుల కొవ్వొత్తుల ర్యాలీ

● ఉగ్రదాడి దుర్మార్గం – నీచమైన చర్య ● దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి
● గాయత్రినగర్ ఫేస్ –4 అధ్యక్షులు మనోజ్ గౌరిశెట్టి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃజమ్మూకాశ్మీర్ పహాల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ మరణించిన సోదరులకు సంతాపం తెలపడానికి వారి కుటుంబాలకు సంఘీభావంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శివారు కాలనీల వాసులు బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రినగర్ కాలనీ ఫేస్ –4 అధ్యక్షులు మనోజ్ గౌరిశెట్టి మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్ లో పర్యాటకులపై జరిగిన దారుణమైన ఉగ్రదాడి చాలా దుర్మార్గం, నీచమైన చర్య అని, దీనిపై భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్




చేశారు. దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులకు అశ్రు నివాళి అర్పిస్తు, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమ ంలో కాలనీల అధ్యక్షులు మనోజ్‌గౌరిశెట్టి, కృష్ణ, శ్రీశైలం, డాక్టర్ రాము, రాజు గౌడ్, జాగృతి అభ్యుదయ సంఘం అధ్యక్షులు భావన శ్రీనివాస్, దయాకర్ ముది రాజ్, చందునాయక్, కాలనీల ప్రతినిదులు విజయ్, ప్రశాంత్‌రెడ్డి, రాఘునాధ్, వెంకటేష్, వాసు, రమేష్‌గౌడ్, బొమ్మరాజు శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, క్రాంతి, రాపోలు శ్రీనివాస్, శ్రీశైలంగౌడ్, రమేష్‌రెడ్డి, రాచాల రామకృష్ణ, సుధాకర్, రాఘవేంద్ర, రవి తుపాకి, శ్రీధర్‌రెడ్డి, రాంబాబు, కాలనీల వాసులు పాల్గొన్నారు.

# మురుగు.. పరుగు

**మొదటి పేజి తరువాయి :** కానీ, ఇక్కడ రోడ్లు వేయకపోవడంతో మట్టి రోడ్ల గుండానే ప్రయాణం తప్పదు. ఇదంతా ఒక ఎత్తైతే ఈ రోడ్డులో ఉన్న బ్లడ్ బ్యాంక్ కాలనీలో నీటి కుంట ఏర్పడడంతో ప్రయాణం ఓ సాహసంగా వాహనదాలు వెళ్తున్నారు. ఇక్కడి నుంచి హైవే రోడ్డుకు వెళ్లాలంటే షార్ట్ కట్ కావడంతో వాహనాలు ఎక్కవగా ఇక్కడి నుంచి వెళ్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. రాత్ర వేళల్లో కూడా వాహనాలు వెళ్తున్నాయి కానీ, కరెంట్ సమస్యల ఉండడంతో పలువురు ఇక్కడి గుంతల్లో పడి గాయాలపాలైన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమ కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. మరి ఇప్పటికైనా ఇక్కడి ఎమ్మెల్యే, కార్పొరేటర్, అధికారులు స్పందిస్తారో లేదు వేచి చూడాలి.

# అభివృద్ధే లక్ష్యం

**మొదటి పేజి తరువాయి :**

చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని చెప్పారు .మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు పోతే రాష్టంలో యుద్ధమే

**మొదటి పేజి తరువాయి :**రాజ్యాంగం 243 (6 )ప్రకారం రాష్ట్రాలకే ఉన్నదని ఆయన తెలిపారు. జీవో జారీ తో రిజర్వేషన్లు అమలు చేయవచ్చని, కోర్టులు కూడా ఏం చేయలేదని అన్నారు. రిజర్వేషన్లపై అసెంబ్లీలో చేసిన చట్టం ఏమైందని ఆయన ప్రశ్నించారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మరో నెలలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ అవుతుందని చెప్పడం, మరో మారు బీసీలను మోసం చేయడమే అవుతుందన్నారు. ఢిల్లీలో బీసీ నాయకుడు సిద్దేశ్వర్ రిజర్వేషన్ల పెంపుపై 22 రోజులు నిరాహార దీక్ష చేశాడని తెలిపారు. వివిధ పార్టీలు,సంఘాలు తమ మధ్య వైరుధ్యాన్ని వీడి రిజర్వేషన్లపై ముందుకు రావాలని కోరారు. సీఎం రిజర్వేషన్ల పెంపుపై కుట్రలు మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. వెయ్యి మంది ఆమరణ నిరాహార దీక్ష జరిపేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రిజర్వేషన్ పెంచకుండా ప్రభుత్వం ముందుకెళ్తే బందులు, దీక్షలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు జి అంజి, మణికంఠ, రాజునేత ,నరసింహ గౌడ్, రవికుమార్, ఎస్ లక్ష్మీనారాయణ, ఫణి తదితరులు పాల్గొన్నారు

# రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం



చందానగర్,మేజర్ న్యూస్ : ఓ గుర్తు తెలియని వృాఎద్ధుడి మృాఎతదేహం చందానగర్ పోలీసులకు లభ్యమైంది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చందానగర్ లోని లింగంపల్లి రైల్వే స్టేషన్ 6వ నంబర్ ప్లాట్ ఫామ్కు సమీపంలో ఓ గుర్తు తెలియని వృా ఎద్ధుడి మృాఎతదేహం పడి ఉందన్న సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వృాఎద్ధుడి మృాఎతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. వృాఎద్ధుడి వయస్సు సుమారుగా 65 నుంచి 70 ఏళ్ల వరకు ఉంటుందని, అతను స్థానికంగా భిక్షాటన చేస్తుంటాడని, సరైన ఆహారం లేక తీవ్ర అనారోగ్యానికి గురై మృాఎతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఎవరైనా గుర్తు పట్టదలిస్తే తమను సంప్రదించాలని వారు సూచించారు.3) చెరువులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎమ్మెల్యే గాంధీ గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ప్రశాంత్ హిల్స్ కాలనీలో గల కుమ్మరి కుంట చెరువు సుందరీకరణ లో భాగంగా ప్రశాంత్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెరువు గేట్ ను ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ ప్రశాంత్ హిల్స్ కాలనీ వాసుల కృాఎషి అభినందనీయం , కాలనీ వాసులు సమిష్టి కృాఎషితో చెరువు ను పరిశుభ్రంగా ఉంచుకొని , గేట్ ను ఏర్పాటు చేసుకోవడం హర్షించదగిన విషయమని అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ని 64 చెరువులను అభివృాఎద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, చెరువుల సుందరీకరణ తో స్వచ్ఛమైన జలకళ తో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే నా ధ్యేయంగా పని చేస్తున్నానని ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రశాంత్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జగదీష్, శేఖర్ రెడ్డి, ప్రభాకర్ , రాజు, పద్మ ,అమర్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పహల్గామ్‌లో ఉగ్రవాద దాడిలో మృతి చెందిన వారికి నివాళులు అర్పించిన టి.ఎన్.జి.ఓ.నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక ప్రజలమీద ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన 28 మంది ప్రాణాలను బలిగొన్న సంఘటనను నిరసిస్తూ గురువారం నాంపల్లి గృహకల్పలోని టిఎన్‌జివో జిల్లా కార్యాలయంలో మృతులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టి.ఎన్.జి.ఓస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ ఆయుధాలులేని అమాయక ప్రజల ప్రాణాలు తీయడమన్నది పిరికిపందలచర్యఅని, ఈ హింసాకాండ చేసిన ముష్కరులను ఏట్టి పరిస్థితుల్లోను వదలకూడదని,వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. భారతదేశం శాంతియుత సెక్యూలర్ దేశమని,తమ సహనాన్ని చేతగాని తనంగా అనుకోకూడదని,దీనికి తగిన ప్రతీకారం తీవ్రంగా ఉంటుందన్నారు. ఈ ఘటనలో హైదరాబాద్ ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారి మనీష్ రంజన్‌కు సంతాపం వ్యక్తంచేస్తూ,వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్. విక్రమ్‌కుమార్,అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,కోశాధికారి జె.బాల్‌రాజ్,జిల్లా సభ్యులు గీతా రాణి,ఖాలేద్,ముఖీమ్ ఖురేషీ,శ్రీధర్,శ్రీదేవి, సాహితి, శ్రీరాజు, సత్యనారాయణ, ఖలీమ్,సుదర్శన్‌గౌడ్,వరప్రసాద్,మహేందర్, శ్రీనివాస్,మురహరియోగేష్ తదితరులు పాల్గొన్నారు.

## హబీబ్‌నగర్ పి.ఎస్.పరిధిలో తప్పిపోయిన ఎనిమిది ఏళ్ళ బాలుడు



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః మల్లేపల్లి అఫ్జల్‌సాగర్‌లోని మాన్‌గార్‌బస్తీకి చెందిన ఓ ఏనిమిది ఏళ్ళ ఉప్పాడే లఖన్ అనే బాలుడు ఈనెల 13వ తేదిన ఇంట్లోనుంచి వెళ్ళి తిరిగి కనిపించకుండా పోయాడని బాలుడి తల్లిదండ్రులు హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదును స్వీకరించిన హబీబ్‌నగర్ పోలీసులు తప్పిపోయిన ఉప్పాడే లఖన్(8)కోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తప్పిపోయిన బాలుడు 3.5 అడుగుల ఏత్తు,ఛామనఛాయ,గుండ్రటి ముఖం,బ్లూ కలర్ షర్ట్,ఆరెంట్ షార్ట్ ధరించినట్లు పోలీసులు తెలిపారు. తప్పిపోయిన బాలుడి ఆచూకి తెలిసిన వారు ఫోన్ 8712661281 అనే నెంబర్‌ను లేదా హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

## అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ 50ఏళ్ళ వృద్ధుడు అదృశ్యం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఓ 50ఏళ్ళ వృద్ధుడు అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పిపోయినట్లు,ఇతని ఆచూకి తెలిసినవారు నేరుగా తమ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని అఫ్జల్‌గంజ్ పోలీసులు తెలిపారు. తప్పిపోయిన వృద్ధుడి పేరు మహ్మద్ ఆయూబ్అని, ఇతను 5.4 అడుగుల ఏత్తుగా ఉంటాడని, బ్రౌన్‌గా ఛామన ఛాయగా ఉంటాడని, తప్పిపోయిన సమయంలో బల్లని టి. షర్ట్, బ్లూ షార్ట్ ధరించినట్లు,ఉస్మానియా ఆసుపత్రి సమీపంనుంచి తప్పిపోయినట్లు పోలీసులు తెలిపారు.

## ఎయిర్‌పోర్టులో అడ్వర్టైజ్‌మెంట్ బోర్డుల టెండర్‌ను రద్దు చేయాలి

### సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా నేతల డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పరిధిలో ఎడ్వర్టైజ్మెంట్ బోర్డుల అలాట్మెంట్ టెండర్ల ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు చామకూర రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కెవి గౌడ్, అధికార ప్రతినిధి వేముల కొండల గౌడ్, మహిళా అధ్యక్షురాలు గౌలి కార్ సోనీ లతో కలిసి ఆయన మాట్లాడారు. అడ్వర్టైజ్మెంట్ బోర్డుల టెండర్లలో ప్రభుత్వానికి దాదాపు రూ. 100 కోట్ల నష్టం వాటిల్లిందని అన్నారు. అనేక ఆరోపణలు, కోర్టు వివాదాల్లో ఉన్న ఎం/ ఎస్ నవనిర్మాణ అసోసియేట్స్ సంస్థకు టెండర్ ను అప్పగించారన్నారు . ఎక్కువ డబ్బులకు కోట్ చేసిన సంస్థలను కాదని 63.5 లక్షలకు కోట్ చేసిన నవనిర్మాణ సంస్థకు టెండర్ ని ఎలా అలాట్ చేస్తారని ఆయన ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం ఎల్ఈడి బోర్డుల ప్రదర్శనలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అందుకు కారణమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు చెన్నా శ్రీకాంత్, జాయింట్ సెక్రెటరీ బాలస్వామి, లీగల్ అడ్వైజర్ హరి కోయిల్ కార్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కార్మికులకు అండగా ఉంటా

### -ఉప్పల్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్: ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కార్మికులకు అండగా ఉంటానని ఉప్పల్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురు వారం మల్లాపూర్ డివిజన్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ మొదటి వార్షికత్సవం సందర్భంగా జెండా ఆవిష్క రణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరైనా రు. యూనియన్ అధ్యక్షుడు వేముల మారయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, డిపిఎస్ స్కూల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మధుగౌడ్, నాయకులు నగేష్, రాందాస్, అశోక్,రజిత, స్వర్ణలత, నాగమణి, బీఆర్ టీయు నాయకులు రామాంజనే యులు,సాతం రమేష్, మారుతీరావు,యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ టెర్రరిస్టులను అంతం చేయాలి : రామారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :పాకిస్తాన్ టెర్రరిస్టులను అంతం చేయాలని ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిటినీడి రామారావు, ఎర్ర యాకయ్య డిమాండ్ చేశారు. గురువారం కూకట్ పల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ ప్రధాన రహదారిపై ఉన్న వివేకానంద విగ్రహం ముందు భారతదేశం లోని జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని అనంతనాగ్ జిల్లా పహల్గాం ప్రాంతంలో బైనారస్ పార్క్ ప్రాంతంలో భారతీయ పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి అత్యంత క్రూరంగా హత్య చేయడంపై దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్నారు. సందర్భంలో కూకట్ పల్లి వివేకానంద నగర్ లో ప్రవత్తులు వెలిగించి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బద్రీనాథ్, నర్సింహారెడ్డి, జగన్, శ్రీహరి, సంతోష్, గణేష్, మదన్, లింగస్వామి, వి ఆర్ విజయ లింగం, జితేందర్, జగదీష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## 'భువనరాధిక' అరుదైన రికార్డు!



ముషీరాబాద్, మేజర్ న్యూస్ ః గాయని భువన రాధకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్,లో చోటు దక్కింది. వెబ్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించారు. ప్రముఖ గాయని ఎస్.జానకి పుట్టినరోజు ను చిక్కడపల్లి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సిటీకల్చర్ సెంటర్‌లో నిర్వహించారు. గ్లోబల్ టాలెంటెడ్ మ్యూజికల్ ఆర్ట్స్ ఫౌండేషన్ నాగశివరామ్ ఆధ్వర్యంలో వివిధ భాషల సినీసంగీత విభావరి నిర్వహించారు. ఈ విభావరిలో ఎస్.జానకి ఆలపించిన పాటలను భువనరాధిక 12గంటల పాటు నిర్విరామంగా ఆలపించి అలరించారు. ప్రతిభ చాటారు. నాగశివరామ్,టీవీఎస్‌రావు, ఉష,అమృతవల్లి,ఆలూరి విల్సన్,అశోక్‌కుమార్, వెంకటాలచలం లు ఈ విభావరిలో పాల్గొన్నారు. డా.సాయికుమార్, వెంకటేశ్వరరావు, ప్రముఖ సామాజికవేత్త సీఎస్ఎస్‌కోర్టు సూపర్నెంట్ అంజనీకుమారి, అర్పిత, పురుషోత్తం, సుధాకృష్ణ, రాజు పాల్గొన్నారు. అతిథులను సంస్థ ఆత్మీయంగా సత్కరించింది.

# హిందువులపై ఉగ్రవాద దాడికి నిరసన

### మృతుల ఆత్మకు శాంతిచేకూరాలని కొవ్వొత్తులతో ర్యాలీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ బుధ వారం రాత్రి మౌలాలిలో నిరసన ర్యాలీ నిర్వ హించారు. కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని బీజేపీ నాయకులు కోరారు.ఈ సందర్భంగా కార్పొ రేటర్ మాట్లాడుతూ...పహల్గామ్‌లో పర్యాట కులపై చేసిన దాడి పిరికిపందల చర్య అన్నా రు. ఈ ఘటనకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆమె కేంద్ర ప్రభుత్వా న్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు గున్నాల చంద్రశే ఖర్ యాదవ్, గున్నాల లక్ష్మణ్ గౌడ్, , సింగం లింగారావు, పూలపల్లి జగధీష్ యాదవ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర గవర్నర్ జిష్టుదేవ్ వర్మను కల్సిన నూతన రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ చైర్మన్ బృందం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ చైర్మన్ డా. జస్టీస్ షమీమ్ అక్తర్,జ్యూడిషియల్ సభ్యులుశివాది ప్రవీన,నాన్ జ్యూడిషియల్ సభ్యులు డా. బి. కిశోర్‌లు గురువారం రాజ్‌భవన్‌కువెళ్ళి రాష్ట్ర గవర్నర్ జిష్టుదేవ్ వర్మను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కమీషన్ చైర్మన్ ప్రత్యేకంగా తమ కమీషన్ చేపడుతున్న కార్యక్రమాల విధుల గురించి వివరించారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవ మరువలేనిది

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 24):జల్ పల్లి మున్సిపాలిటీ పరిశుభ్రతకు కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరవలేనిదని జల్ పల్లి మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్ అన్నారు. ఈ మేరకు గురువారం పల్లపు శంకర్ కుటుంబ సభ్యుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ. అనునిత్యం శ్రీరామ కాలనీ పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు చేపడుతూ, కాలనీని పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికుల సేవలను ప్రజలు గుర్తించాలని కోరారు. వారి సేవలను ప్రజలు గుర్తించి, కార్మికులను అభినందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లపు శంకర్ కుటుంబ సభ్యులు, పల్లపు కృష్ణ, పల్లపు భీమయ్య, మున్సిపల్ జిహెచ్ఎంసి సూపర్వైజర్ కుమార్, మారుతి, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE,
MEDCHEL MALKAJGIRI
DISTRICT AT LB NAGAR
O.S. No. 537 OF 2024

Between:-
A. PARAMESHWAR REDDY ... Plaintiff
And
Rajiv Swagruha sahabhavana township, Rep. by it's General Manager & another ... Defendants

SUMMONS FOR PUBLICATION

To:
All the Concerned, Rajiv Swagruha sahabhavana township, Bandlaguda, Nagole, Hyderabad.

Please take notice that the above suit is filed by the plaintiff against All the Concerned, Rajiv Swagruha sahabhavana township for permanent Injunction in respect of the schedule property. The above suit is posted to 05-05-2018 at 10.30 A.M. for your appearance and you All the Concerned are hereby require to appear before the Hon'ble Court by in person or through counsel, if you fails to appear on that day matter will be heard in your absence and proceeds in accordance of the law.

(By order of the Hon'ble Court)
BODA RAKESH NAIK
ADVOCATE,
# H.No. 11-1-221/D, SRT Colony,
Warangal - 506013.
Cell No. 9441293705.

# చెరువు, ప్రభుత్వ భూముల కబ్జాపై చర్యలు తీసుకోండి : ఆకుల సతీష్






నిజాంపేట్ మేజర్ న్యూస్ : చెరువును, ప్రభుత్వ భూముల కబ్జాపై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ కోరుతూ బాచుపల్లి డిప్యూటీ ఎమ్మార్వోకి ఫిర్యాదు చేయడం జరిగింది. గురువారం ఆకుల సతీష్ మీడియాతో మాట్లాడుతూ బాచుపల్లి గ్రామం, సర్వే నెంబర్ 338 నందు ప్రభుత్వ భూమి, కర్నాల్ కుంట ఆక్రమణ అక్రమంగా గోడకట్టుకోవడం చదును చేసి స్కూల్ కోసం వాడకంపై, 2020లో 338లో 3.21 ఎకరాల విస్తీర్ణం ఉన్న ప్రభుత్వ స్థలం ప్రస్తా భూభారతి వెబ్సైట్లో 2.28 ఎకరాలుగా పేర్కొనడంపై తప్పును సరిదిద్దాలని పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సర్వే నెంబర్ 338, బాచుపల్లి లో నందు కర్నాల్గుంట నందు ఎఫ్టిఎల్ నందు 338 కొంత భాగం, సర్వే నెంబర్ 337 భాగంతో 3.675 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉండేదని, సర్వే నెంబర్ 338 ప్రభుత్వ భూమి, చెరువు ఎఫ్టిఎల్ బఫర్ జోన్ అనుకోని కావ్య కాలనీ హుడా అనుమతితో వెంచర్ ఉన్నదని తెలిపారు. ఇటీవల కాలంలో కావ్య కాలనీ నందు సూర్య గ్లోబల్ స్కూల్ గ్రౌండ్ కోసం చెరువు ఎఫ్టిఎల్, ప్రభుత్వ స్థలం ఆక్రమించుకొని మట్టితో చదును చేయడమే కాకుండా, కాంపౌండ్ వాల్ నిర్మాణం కూడా చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ భూమి, చెరువులైన సర్వేనెంబర్ 338లో ఆక్రమణ, అక్రమ కాంపౌండ్ వాల్ నిర్మాణంపై తక్షణమే క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, సర్వే చేసి ప్రభుత్వ భూమి ఎఫ్టిఎల్ ఆక్రమించుకున్న సూర్య గ్లోబల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. 2020లో ఆర్టిఐ ద్వారా మాకు ఇచ్చిన సమాచారం ప్రకారం సర్వే నెంబర్ 3.21 ఎకరాలు ప్రభుత్వ భూమి నుండి ప్రస్తుతం భూభారతిలో 3.28 ఎకరాలు మాత్రమే కనిపిస్తుందని, ఇదే కబ్జాదారులకి ఆధారంగా చేసుకొని ఆక్రమించుకున్నారని, తక్షణమే ప్రభుత్వ భూమి విస్తీర్ణాన్ని సవరించాలని, ప్రభుత్వ భూమిని పరిరక్షించే ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ప్రసాద్, చందు, సుధాకర్ రెడ్డి, ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల జీవితాలను చీకటిమయం చేసిందే మాజీ సీఎం కేసీఆర్

**● 38 మంది ఆర్టీసీ కార్మికుల మరణాలకు గత ప్రభుత్వమే కారణం ● కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంలో పురోగతి ● అవాస్తవాలను వాస్తవాలుగా ప్రచారం చేస్తున్న థామస్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన రాష్ట్ర కమిటీ**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను, ఆర్టీసీ కార్మికుల జీవితాలను సర్వనాశనం చేసిందే బిఆర్ఎస్ పార్టీ మాజీ సీఎం కేసీఆర్ అని ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి ఆరోపించారు. గత ప్రభుత్వం ఆర్టీసీని ఆదుకున్నట్లు చెప్పుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల గొంతు కోసిందని ,సమస్యలు పట్టించుకునే స్థితిలో సీఎం రేవంత్ రెడ్డి లేడని థామస్ రెడ్డి నమస్తే తెలంగాణ పత్రికలో చేసిన ప్రకటనను టీ జీ ఎస్ ఆర్ టి సి ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి సి రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని కె.రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు .ఆర్టీసీలో భారత రాజ్యాంగం కల్పించిన ట్రేడ్ యూనియన్లు అనుమతించకుండ ఆదేశాలు ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని కూని చేసింది గత ప్రభుత్వమని పేర్కొన్నారు., ఆర్టీసీలో 38మంది కార్మికుల మరణానికి కారణం గత ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు రవాణా సౌకర్యంకల్పించినందున ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు ఒక్కొక్కటి పరిష్కరిస్తుందన్నారు. అందులో 2013 బాండ్ల డబ్బులు చెల్లించారు, 2017 వేతన సవరణ చేసారు. ఒక్కాపెండింగ్ లేకుండ చెల్లించారు,కారుణ్య నియామాకాల ద్వార ఉద్యోగాలు ఇచ్చారనీ తెలిపారు.ఆర్టీసీ కార్మికులు సీఎం రేవంత్ రెడ్డి పైన కాంగ్రెస్ ప్రభుత్వం పైన నమ్మకంతో ఉండాలని తప్పకుండా మన సమస్యల పరిష్కారానికి టీజీఎస్ ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కమిటీ ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. మనమందరం సంయమనం పాటించాలని, మిగిలి పోయిన సమస్యలతో పాటు 2021 వేతన సవరణ మరియు యూనియన్ల పునరుద్ధరణ పరిష్కారం చేయిస్తామని దానికి మనమందరం ఓపికతో సంయమనం పాటించాలని టీజీఎస్ ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కమిటీ ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తుందని ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి తెలిపారు.

# నాలాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలి: కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ

జీడిమెట్ల మేజర్ న్యూస్ : వర్షాకాలంలో నాలాల్లో వర్షం నీరు సాఫీగా వెళ్లేందుకు గాను నాలలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ సంబంధిత అధికారులకు తెలియజేశారు. గురువారం 128 చింతల్ డివిజన్ రంగా నగర్ లో గల నాలాను కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ ఏఈ అశోక్, ఎస్ఎస్ ఏఈ నాగరాజు, స్థానిక నాయకులతో కలిసి నాలా పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలా చెత్త మట్టి పేరుకోపోవడంతో డ్రైనేజీ లైన్ అన్ని జామ్ అవుతున్నాయని, నాలాను పూర్తిగా క్లీన్ చేయాలనీ అధికారులను సూచించారు. నాలాల పూడిక తీసే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంగా నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు వరప్రసాద్, రాఘవులు, రాంప్రసాద్, నర్సయ్య, రెడ్డి పద్మ, లక్ష్మి నర్సయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎల్లవేళలా కృషిచేస్తున్నానని, ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# అమృత ఫుడ్ కోర్ట్ ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ లోని రాజప్ప నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అమృతావత ఫుడ్ కోర్ట్ ను మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నర్సింహా రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్, మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు గంగాని శ్రీను, అధ్యక్షురాలు పర్వత, ప్రధాన కార్యదర్శులు సంఘీ అశోక్, గోవింద చారి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్ కేర్, ఫామ్ వాష్ సెంటర్ ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని లెక్చరర్స్ కాలనీ జాతీయ రహదారి నుంచి బొమ్మలగుడి రోడ్డుకు వెళ్లే ప్రధానమైన రోడ్డులో కొత్తగా ఏర్పాటు చేసిన ఎస్.ఎస్ కార్ కేర్ అండ్ ఫామ్ వాష్ సెంటర్ ను జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాప్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో షాప్ యజమాని సవోజీ.శివ, బీజేపీ నాయకులు కొండల్ రెడ్డి, వెంకట్రామణ గౌడ్, శ్రీధర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన




హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇటీవల ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలను హైదరాబాద్ రీజినల్ మేనేజర్ సుచరిత అభినందించారు. గురువారం హయత్నగర్ డిపో 1 లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యారంగంలో పోటీని తట్టుకుని ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలు ముందు వరుసలో ఉండడం ఎంతో సంతోషం కలిగిస్తుందని అన్నారు. కార్యక్రమంలో సహాయ రీజనల్ మేనేజర్ మాధవి, డిపో మేనేజర్ విజయ్, సహాయ మేనేజర్ సత్తయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, జంగయ్య, మైన నరేష్ పాల్గొన్నారు. కాగా, ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలు పి. చరణ్ తేజ్ 468, ఏ. సాయి రితిక 494, శశాంక్ 982 మార్కులు సాధించారు. వీరితోపాటు ప్రతిభ కనపరిచిన మరో 15 మంది విద్యార్థులను సన్మానించారు.


### కేఎఫ్‌సీ కొత్త వాల్యూ ఆఫర్‌తో ఎపిక్ టేస్ట్.. ఎపిక్ సేవింగ్స్,

**పరిమిత కాల ఆఫర్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో మాత్రమే చెల్లుబాటు అవుతుంది,**




హైదరాబాద్, మేజర్ న్యూస్:చికెన్ ప్రియులం దరికి పిలువు ఎపిక్ ఆఫర్ తో కేఎఫ్ సీ వచ్చేసింది ! ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లోని అభిమానులు తమ కేఎఫ్సీ ఫేవరెట్లను సరికొత్త ఎపిక్ ఎస్యూవీతో అలరించవచ్చు. 9 ఫింగర్ లిక్కిన్ మంచి చికెన్ ముక్కలను రూ.299/-వద్ద మాత్రమే ఆస్వాదించండి. నమ్మశక్యం కాని ధరకు 7 ద్రూల్ వర్దీ బోన్ లెస్ చికెన్ స్ట్రిప్స్ 2 క్రంచీ, జ్యూసీ హాట్ క్రిస్పీ చికెన్ ముక్కలను పొందండి. ఎందుకంటే మీరు రెండింటినీ కలిగి ఉన్నప్పుడు ఎపిక్ రుచి ఎపిక్ పొదుపు మధ్య ఎందుకు ఎంచుకోవాలి? కాబట్టి, మీరు దేని కోసం ఎదురుచూస్తున్నారు? మీ స్నేహితులు కుటుంబ సభ్యులను సమీకరించండి. మీ సమీప కెఎఫ్ సీ వద్ద ఎపిక్ సమయం కోసం కలిసి ఉండండి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని మొత్తం 150 పైగా కేఎఫ్ సి రెస్టారెంట్లలో డైన్-ఇన్ కొరకు పరిమిత సమయ ఆఫర్ చెల్లుబాటు అవుతుంది .

## శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం : పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం అని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జల వాయ్ విహార్, రాంనరేశ్ నగర్, అల్లపూర్ సొసైటీ, మైనారిటీ స్కూల్, విజేత గ్రీన్ హెూమ్స్, కింది కుంట చెరువు నుండి కోన సీమ వంటిల్లు, హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీలలో రూ. 2 కోట్ల 9 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని అన్నారు. సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు, వరద నీటి కాల్వ నిర్మాణం వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అధికారులకు సూచించారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పౌల్ట్రీ రైతులు పాలాభిషేకం

### ▶▶ పౌల్ట్రీ ఫెడరేషన్ నేతల ధన్యవాదాలు

### ▶▶ 5000 గుడ్లు ఉచిత పంపిణీ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :పౌల్ట్రీ రంగ రైతులను ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ మరియు నెక్ హైదరాబాద్ జూన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు ధన్యవాదాలు తెలిపారు. గురువారం బషీర్ బాగ్ లోని ఫెడరేషన్ కార్యాలయం ఎదుట జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కాసర్ల మోహన్ రెడ్డి మాట్లాడుతూ...అంగన్వాడీ పథకంలో కోడి గుడ్ల టెండర్లను గత కొన్నేళ్లుగా మూడు కుటుంబాలు మాత్రమే దక్కించుకుంటున్నాయని ఆరోపించారు. దానివల్ల 7500 మంది పౌల్ట్రీ రైతులు నష్టపోతున్నారని అన్నారు. రాష్ట్రాన్ని ఏడు జోన్లుగా విభజించి టెండర్ ప్రక్రియ జరుపుతున్నట్లుగా చెప్పారు. గత కొన్ని ఏండ్లుగా అధికారులను మ్యానేజ్ చేస్తున్న కొంతమంది, పలు నిబంధనలు పెట్టి అక్రమంగా టెండర్లను పొందుతున్నారన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని , దానిపై స్పందించిన ముఖ్యమంత్రి టెండర్ ప్రక్రియను నెలరోజుల పాటు నిలిపివేశరని తెలిపారు. ముఖ్యమంత్రి టెండర్ ప్రక్రియను సమీక్షించి , అందరికి అనుకూలంగా టెండర్లు నిర్వహిస్తామని హామీని ఇచ్చారని అన్నారు. అందుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి కటౌట్ కు పాలాభిషేకం చేశామన్నారు. ఈ సందర్భంగా 5 వేల బాయిల్డ్ ఎగ్స్ ను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఉడుతల భాస్కరరావు, ఉపాధ్యక్షుడు ఉప్పాల నరసింహారెడ్డి , కార్యదర్శి పాతూరి వెంకట్రావు, కోశాధికారి వంగేటి అభిషేక్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, చక్రధర్, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ సభకు టిఆర్ఎస్ కుటుంబ సభ్యులందరూ ఉప్పెనలా కదిలి రావాలి

### ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: భారస పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 27 వ తేదీన వరంగల్ లో నిర్వహించే వేడుకల్లో భాగంగా ఎల్.బి.నగర్ నియోజక వర్గం హస్తినపురం డివిజన్ నందు జెండా పండుగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జెండా పండుగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నందనవనం వార్డు ఆఫీస్ పక్కన,ఇంద్రసేనరెడ్డి నగర్,జెడ్.పీ.రోడ్డు వద్ద జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ నందు జరిగే సభను మన నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి ఉప్పెనల టిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తరలి వెళ్లి విజయవంతం చేద్దామని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్,డివిజన్ అధ్యక్షులు అందోజు సత్యంచారి,మహిళా అధ్యక్షురాళ్లు ఆదిలక్ష్మి,పలువురు సీనియర్ నాయకులు,ఉద్యమకారులు,పలు విభాగాల కమిటీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు,మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందువులపై ఉగ్రదాడిని ఖండిస్తూ 'వీహెచ్‌పీ' ఆధ్వర్యంలో నిరసన






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జమ్మూ కాశ్మీర్‌లో హిందువులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ బుధవారం మల్కాజిగిరి చౌరస్తా లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. "పాకి స్తాన్ ముర్దాబాద్", "మోడీజీ ఆగే బడో, హమ్ తుమ్హారే సాత్ హై" నినాదాలు చేశారు. ఉగ్రవాదుల తీరును ఖండిస్తూ టెర్రరిస్టుల దిష్టిబొమ్మకు ఉరివేసి తమ ఆగ్ర హాన్ని వ్యక్తం చేశారు. అంతటితో ఆగకుండా, పాకిస్తాన్ జెండా ను చెప్పులతో కొడుతూ నిరసన వ్యక్తం చేశారు. తీవ్రవాదుల దాడిలో చని పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ 2 నిమిషాల పాటు మౌనం పాటిం చారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, దేశంలోని హిందువులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల మూలాలను నిరోధించేలా నిర్ణయాలు తీసు కోవాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మల్కాజిగిరి, నేరేడ్ మెట్ కార్పొరేటర్లు శ్రవణ్, కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ శివానంద్, బిజెపి సీనియర్ నేతలు రాంబాబు, వాసంశెట్టి శ్రీనివాస్, జీడి. బాలచందర్ గౌడ్, బిజెపి ఓబీసీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.సంతోష్ కుమార్, గోపాలకృష్ణ యాదవ్,ఉడుత నవీన్ విశ్వహిందూ పరిషత్ సాయికుమార్, ప్రభుత్వ, గణేష్, జై శ్రీ రామ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లిలో "ఫన్నెల్ హిల్ క్రీమీ"ని ప్రారంభించిన ఎమ్మెల్యే



కొంపల్లి, మేజర్‌న్యూస్‌: కొంపల్లిలోని రాయిచందని మాల్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన "ఫన్నెల్ హిల్ క్రీమీ" ని గురువారం బీఆర్ఎస్ పార్టీ విప్, స్థానిక ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, విప్ గంప గోవర్ధన్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అద్వితీయమైన, టేస్టీ రుచి "ఫన్నెల్ హిల్ క్రీమీ" తోనే ప్రారంభం కావాలన్నారు. నేటి యువత ఉద్యోగ అన్వేషణ కాకుండా వ్యాపారం వైపు అడుగులు వేయడం శుభపరిణామం అన్నారు. అనంతరం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యఅతిథులను నిర్వాహకులు పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, నిర్వాహకులు లోయపల్లి నర్సింగ్ రావు, ధర్మ తేజ, మనీషా, సాయి చరణ్, భవిత్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 27న చలో వరంగల్

### ▶▶ గులాబీ జాతరకు భారీగా తరలి రావాలి

### ▶▶ హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నూలీ శ్రీధర్ రావు



హైదరాబాద్, మేజర్ న్యూస్ :ఈనెల 27న ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని ఎల్కతుర్తి లో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు విజయవంతం చేయాలని మలక్పేట్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్, మాజీ డైరెక్టర్ నూలి శ్రీధర్ రావు మలక్పేట్ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నూలి శ్రీధర్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మలక్పేట్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు తరలించే విధంగా మలక్పేట్ లోని ప్రతి డివిజన్ నుండి ప్రతి కార్యకర్తను బిఆర్ఎస్ పార్టీ అభిమానులను తరలించే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తంగా మారిందని ప్రజలు ప్రభుత్వంపై తిరగబడుతున్నారని త్వరలోనే కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని చల్లగా చూడాలని ఆయన కోరారు. 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మభ్యపెడుతున్నారని నూలి శ్రీధర్ తెలిపారు.

## క్రికెట్ కోచింగ్ స్టేడియాన్ని ప్రారంభించిన ఎంపీఆర్



కాప్రా, మేజర్ న్యూస్: కాప్రా ఏళ్ల రెడ్డి గూడ లో క్రికెట్ కోచింగ్ స్టేడియాన్ని గురువారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. టర్నింగ్ పాయింట్ క్రికెట్ ఆరిన అకాడమీ మరియు శ్రీనివాస్ యాదవ్,రాకేష్ యాదవ్ ఆధ్వర్యంలో క్రికెట్ మైదానాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బ నూరి నాగశేషు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసా య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీ పూర్ణయాదవ్,డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జి.అరుణ్, కిరణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్, పడమటి మల్లారెడ్డి, సాయి కిరణ్ యాదవ్, జి. సత్య నారాయణ,టి.శ్రీహరి, మనోజ్ కుమార్, సంతోష్ చారి, కొబ్బనూరి నాగరాజు, నాగరాజు యాదవ్, నరేందర్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్, శివకు మార్,సురేందర్ రెడ్డి, సోమ నాథ్, ప్రదీప్, సిద్ధిక్, వినోద్, అహ్మద్, ఈశ్వర్ యాదవ్, మల్లికార్జున యాదవ్, సుధా కర్ యాదవ్, అల్లాడి కుమార్ యాదవ్, సతీష్ యాదవ్, ఉప్పల్ అవినాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓంకార్ నగర్‌లో ఐరిస్ ఫ్లోరెట్స్ ద హ్యాపీ ప్లే స్కూల్ ప్రారంభం

● గురువులతో పాటు సమాజం పట్ల గౌరవం - దేశం పట్ల భక్తి కల్గి ఉండాలి ● పాఠశాలలతో పాటు ఇల్లు కూడా సంస్కారాలు అందించే వేదిక కావాలి ● విధ్యార్థుల ఉన్నతిలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులది కూడా కీలక పాత్ర ● ఐరిస్ ఫ్లోరెట్స్ ద హ్యాపీ ప్లే స్కూల్ ప్రారంభోత్సవంలో డి.సి.పి ప్రవీణ్‌కుమార్







వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఓంకార్‌నగర్ కాలనీలో ఐరిస్ ఫ్లోరెట్స్ ద హ్యాపీ ప్లే స్కూల్ ప్రారంభమయంది. ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్‌కుమార్, ఐరిస్ ఫ్లోరెట్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శిరీష్ తుర్లపాటి, అకడమిక్ డైరెక్టర్ రాధిక తుర్లపాటి లు ముఖ్య అతిధులుగా హాజరై పాఠశాలను ప్రారంభించారు. విధ్యార్థులకు విద్యతో పాటు సంస్కృతి సంప్రదాయాలను చిన్నప్పటి నుంచే నేర్పించి ఉత్తములుగా తీర్చి దిద్దాలని ఈ సందర్భగా డిసిపి ప్రవీణ్‌కుమార్ పాఠశాల మేనేజ్‌మెంట్‌కు సూచించారు. గురువుల పట్ల గౌరవం అనే గొప్ప భావనను కోల్పోతున్న ఈ తరం కొందరు పిల్లలపై తల్లిదండ్రులు, సమాజం అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందన్నారు. సంస్కారాలు ఇచ్చేది పాఠశాలలే కాదు ఇల్లు కూడా అనేభావన అందరిలో రావాలని సూచించారు. సమాజం పట్ల గౌరవం, దేశం పట్ల భక్తి కల్పించే విధంగా పిల్లలను ఉత్తములుగా తీర్చి దిద్దాలని డిసిపి సూచించారు. ఐరిస్ ఫ్లోరెట్స్ ద హ్యాపీ ప్లే స్కూల్ డైరెక్టర్ సుజయ్ కిరణ్ మాట్లాడుతూ దేశంలో 150 పైగా ఐరిస్ ఫ్లోరెట్స్ ప్లే స్కూల్స్ ఉన్నాయని పిల్లలకు చిన్నతనం నుంచే అన్ని విషయాల పట్ల అవగాహన కల్పించే విధంగా తమ పాఠశాల ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం సి.ఐ శ్రీనివాస్‌రావు, మిహిరాస్ ఎడ్యుకేర్ సొసైటీ జనరల్ సెక్రటరీ ఉదయ్‌కిరణ్, పాఠశాల డైరెక్టర్ సుజయ్‌కిరణ్, పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

# స్పామ్ కాల్స్‌పై కఠినంగా కొత్త ఫీచర్లతో ముందుకొస్తున్న ఎయిర్‌టెల్




ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : స్పామ్ కాల్స్, మోసపూరిత సందేశాలకు చెక్ పెట్టేందుకు భారతీ ఎయిర్టెల్ కొత్త ఆవిష్కరణలు చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సాంకేతికతను ఉపయోగిస్తూ, స్పామ్ గుర్తింపు సామర్థ్యాన్ని మరింత విస్తరించింది. అంతర్జాతీయ నెట్వర్క్ నుంచి వచ్చే స్పామ్ కాల్స్, ఎస్ఎంఎస్లను గుర్తించి కస్టమర్లకు స్థానిక భాషల్లోనే అలర్ట్స్ ఇస్తోంది. తెలుగు తో పాటు మరొక తొమ్మిది భారతీయ భాషల్లో ఈ స్పామ్ అలర్ట్ ఫీచర్ అందుబాటులోకి వచ్చింది. ఇప్పటికే 27.5 బిలియన్లకు పైగా స్పామ్ కాల్స్ను గుర్తించి కస్టమర్లను అప్రమత్తం చేసిన ఎయిర్టెల్, ఇప్పుడు ఈ ఫీచర్లను అన్ని ఆండ్రాయిడ్ వినియోగదారులకు ఉచితంగా, ఆటోమేటిక్గా యాక్టివేట్ చేస్తోంది. ఇదిలా ఉంటే, విదేశీ నెంబర్ల ద్వారా వచ్చే స్పామ్ కాల్స్ గత ఆరు నెలల్లో 12 శాతం పెరిగినట్టు సంస్థ వివరించింది. దీనికి కట్టడి వేయడమే లక్ష్యంగా, ఎయిర్టెల్ తమ ఏఐ సాధనాలను మరింత అభివృద్ధి చేసింది. ఇకపై అంతర్జాతీయ మెసేజ్లు, కాల్స్కి ముందుగానే హెచ్చరికలు అందించనుంది. భారతీ ఎయిర్టెల్ మార్కెటింగ్ డైరెక్టర్ సిద్ధార్థ్ శర్మ మాట్లాడుతూ, కస్టమర్ల భద్రత మా ప్రాధాన్యం. వారి భాషలోనే హెచ్చరికలు ఇచ్చేలా ఫీచర్లను అభివృద్ధి చేయడం ద్వారా మేము మరింత సమర్థవంతమైన సేవల్ని అందించగలుగుతాము అని తెలిపారు.

# మదీనగూడాలోని అంకుర ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీ




మియాపూర్,మేజర్ న్యూస్ : తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. మదీనగూడాలోని అంకుర ఆస్పత్రిలో గత నెలలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీల్లో భాగంగా మదినగూడ అంకుర ఆస్పత్రిలో పనిచేస్తున్న డాక్టర్ల సర్టిఫికెట్స్ పరిశీలించారు. అయితే పిడియాట్రిషన్ గా విధులు నిర్వహిస్తున్న కలపాల భరత్ కుమార్ వ్యక్తి డాక్టర్ సర్టిఫికేట్లు నకిలీవని, ఆయన అర్హత లేకున్నా చిన్న పిల్లలకు వైద్యం చేస్తున్నాడని గుర్తించారు. భరత్ కుమార్ ఎంబీబీఎస్ అర్హత సాధించకుండానే విదేశీ వైద్య గ్రాడ్యుయేట్ పరీక్ష రాసి, తెలంగాణ వైద్య మండలి నుంచి రిజిస్ట్రేషన్ లేకుండానే ఎంబీబీఎస్ గ్రాడ్యుయేట్ అని చెప్పుకుంటున్నాడని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ అధికారుల దృష్టికి వచ్చింది. అంకుర ఆస్పత్రిలో పీడియాట్రిక్ విభాగంలో డ్యూటీ మెడికల్ ఆఫీసర్ (డీఎంఓ) గా పనిచేస్తున్నారు. అయితే ఆయన విదేశీ వైద్య గ్రాడ్యుయేట్లకు అవసరమైన తప్పనిసరి పరీక్షలో ఉత్తీర్ణులు కాలేదు, అలాగే తెలంగాణ వైద్య మండలి (టీజీఎంసీ) లో నమోదు చేసుకోలేదు. అయినప్పటికీ, ఆయన వైద్యం చేస్తున్నట్లు తేలింది. భరత్ కుమార్ నకిలీ సర్టిఫికెట్స్తో అంకుర ఆస్పత్రిలో జాయిన్ అయినట్లు వెల్లడైంది. ఈ నకిలీ వైద్యుడు, డాక్టర్ భైరం భరత్ కుమార్ అనే అసలైన వ్యక్తికి సంబంధించిన రిజిస్ట్రేషన్ నెంబర్ వాడుతున్నాడని, చివరికి తన తండ్రి పేరు సైతం నకిలీ అని తేలింది. భరత్ కుమార్ నకిలీ సర్టిఫికెట్స్ లో 2016 నుండి 2026 వరకు చెల్లుబాటు అయ్యేలా ఉందని, కానీ తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ప్రకారం 5 ఏళ్లకు మాత్రమే చెల్లుబాటు అయ్యే కాలం ఉంటుందని. దాన్ని పూర్తిగా విస్మరించిన అంకుర ఆసుపత్రి యాజమాన్యం ఎటువంటి సర్టిఫికెట్స్ చెక్ చేయకుండా విధుల్లోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే కంపాల భరత్ కుమార్ వినియోగిస్తున్న రిజిస్ట్రేషన్ నెంబర్ భైరం భరత్ కుమార్ది అని మెడికల్ కౌన్సిల్ అధికారులు గుర్తించారు. అయితే వీరిద్దరి మధ్య స్నేహం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అంకుర హాస్పిటల్ లో పని చేస్తున్న అందరి డాక్టర్ల డేటా చెక్ చేసే పనిలో పడ్డారు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారులు. కలపాల భరత్ కుమార్ ఎప్పుడు జాయిన్ అయ్యాడు. ఎన్ని రోజులు విధులు నిర్వహించారు. ఆయనకు ఇచ్చిన జీతం ఎంత. అయన చేసిన ట్రీట్మెంట్ లో ఎటువంటి ఫిర్యాదులు వచ్చాయి. ఏంటి అనేదానిపై మెడికల్ కౌన్సిల్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. అంకుర ఆస్పత్రిలో ఫేక్ పిడియాట్రిక్ డాక్టర్ భాగోతం పై మియాపూర్ పోలీసులకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారులు ఫిర్యాదు చేయగా కంపాల భరత్ కుమార్ పై పోలీసులు ఎఫ్ఐఆర్ నెంబర్ 423/2025 నమోదు చేసి సెక్షన్ 319(2), 318(4), 338,336 (3), 34(2), బీఎన్ ఎఎస్, 22 టీఎంపీఆర్, 34 రెడ్ విత్ డబ్ల్యూ 54 ఎన్ఎంసీఎ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఆయితే నకిలీ డాక్టర్ కంపాల భరత్ కుమార్ మాత్రం తానే మోసపోయానని అధికారుల విచారణలో చెప్పినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ గురువారం సాయంత్రం మల్కాజిగిరి చౌరస్తాలో 'సిటీ సిటిజన్ అసోసియేషన్' హైదరాబాద్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయి ల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చిట్టి వీరయ్య, రమేష్, నర్సింహారెడ్డి, మల్లేష్, మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు **- మల్కాజిగిరి, మేజర్ న్యూస్**




# రైల్వే అధికారులతో కార్పొరేటర్ శ్రవణ్ భేటీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ సూచన మేరకు, రైల్వే అడిషనల్ డిజిఎం ఉదయ్ కుమార్ ను మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్, ఎంపీ ఈటల పిఏస్ రాజు కలిశారు. రైల్ నిలయంలో వారి కార్యాలయంలో భేటీ అయ్యారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియో జక వర్గంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న రైల్వే సమస్యలను కార్పొరేటర్, రైల్వే అధి కారుల దృష్టికి తీసుకుని వెళ్లారు. ప్రధానంగా మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వాజ్ పేయ్ నగర్ లో ఆర్ యుబి, ఆనంద్ బాగ్ లో రైల్వే స్టేషన్ తదితర సమస్యలను ప్రస్తావించారు. దీనికి స్పందించిన రైల్వే అధికారులు మాట్లా డుతూ.. ఈ పనులు పూర్తి స్థాయి మంజూరు కు రైల్వే బోర్డుకు పంపినట్లు తెలిపారు. మంజూరైన, పనులు పూర్తయినా ఆర్ కే నగర్ స్టేషన్ ను, బుకింగ్ కౌంటర్ ను త్వరలోనే ప్రారంభిస్తామని రైల్వే అధికారులు తెలిపారు.

# మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ 16వ వార్షికోత్సవం

ఈనెల 27న ఆదివారం మెగా రక్తదాన శిబిరం



వనస్థలిపుర ం,మేజర్‌న్యూస్ః మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ 16వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 27వ తేదీన మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సైసైటీ చైర్మన్ చేపూరి శంకర్ తెలిపారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ వైదేహినగర్ పార్క్‌లో నిర్వహిస్తున్న మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్‌కు ముఖ్య అతిధిగా శాసనమండలి సభ్యులు గోరెటి వెంకన్న హాజరు అవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు గురువారం గోరెటి వెంకన్నకు ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సామాజిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీనివాసమూర్తి అన్నారు. గురువారం నారాయణగూడ లోని రెడ్డి మహిళా కళాశాలలో బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల సదస్సు నిర్వహించారు. ఎంటర్ ప్రెన్యూర్షిప్ మరియు స్టార్టర్లు, నావిగేటింగ్ ఛాలెంజర్స్ అండ్ అచీవింగ్ సక్సెస్ అనే అంశంపై జరిగిన సదస్సుకు ప్రిన్సిపల్ డాక్టర్ అచ్యుతాదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ... విద్యార్థులు సవాళ్లను ఎదుర్కొని ఉపాధి కల్పనదారులుగా ఎదగాలని సూచించారు. ఉద్యోగాలను యాచించవద్దని పదిమందికి ఉపాధిని కల్పించే దిశగా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా బ్రోచర్ను ఆవిష్కరించారు. ఈ సదస్సులో ప్రొఫెసర్ రేణుక సాగర్, ప్రొఫెసర్ రామకృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# చెరువుల అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం లోని 9 చెరువులను అభివృద్ధిపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని.. స్థానికంగా ఉంటున్న ప్రజలకు, ఆ ప్రాంతంలో కొనుగోలు చేసిన వారికి ,పట్టాదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారికి తగిన న్యాయం చేయాలని ఇటీవల ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హైడ్రా కమిషనర్ రంగనాథుని కలిశారు.. ఈ నేపద్యంలో గురువారం హైడ్రాధికారులు కూకట్ పల్లి నియోజకవర్గం లోని నల్లచెరువు, కాముని చెరువు ,సున్నం చెరువు ప్రాంతంలో పరిశీలించారు ..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎవరైతే ప్రజలు స్థానికంగా కొనుక్కున్నవారును పట్టాదారులకు తగిన న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే టిడిఆర్ విషయంలో వారికి భరోసా ఇచ్చే విధంగా అధికారులతో మాట్లాడి సమస్యను కొలిక్కి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల చేత మూడు పర్యాయాలు ఎన్నుకున్న కృతజ్ఞతా భావంతో ఎవరికీ కూడా ఇబ్బంది కలగకుండా న్యాయం చేసే విధంగా వారికి అండగా ఉంటానని చెప్పారు.. అలాగే చెరువులు అభివృద్ధి విషయంలో కూడా రాజీ పడే ప్రసక్తే లేదని అందుకే ఎవరికీ నష్టం లేకుండా చెరువులను అభివృద్ధి పరచాలని అధికారులకు తెలపడం జరిగిందని ఆయన అన్నారు.

# బాలిక కిడ్నాప్ కేసును ఛేదించిన చంద్రాయణ్‌గుట్ట పోలీసులు

## కిడ్నాప్ కేసులో ఐదుగురు నిందితుల అరెస్టు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చంద్రాయణ్‌గుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోగల భ్రమరాంబ వైన్స్ షాప్ సమీపంలోగల గాంధీ విగ్రహంవద్ద ఓ ఐదేళ్ల బాలిక కిడ్నాప్‌కు గురిఅయినట్లు బాలిక తల్లి చంద్రాయణ్‌గుట్ట పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడంతో, రంగంలోకి దిగిన చంద్రాయణ్‌గుట్ట పోలీసులు,అన్ని సి.సి.టి.వి.ల ఫుటేజీలను పరిశీలించి, ఏట్టకేలకు కిడ్నాప్‌కు పాల్పడిన ఐదుగురు నిందితులను పట్టుకుని,క్షేమంగా బాలికను తల్లికి అప్పగించారు. బాలిక కిడ్నాప్ కేసు సంచలనంగా మారిన నేపథ్యంలో చంద్రాయణ్‌గుట్ట పోలీసులు ఎంతో సమర్థవంతంగా తమ విధులు నిర్వహించి, బాలిక కిడ్నాప్ కేసును చేధించారు. గురువారం సాయంత్రం ఈ కేసుకు సంబంధించి సౌత్ ఈస్ట్ జోన్ డి.సి.పి. పాటిల్ కాంతిలాల్ సుభాష్ ప్రత్యేకంగా విలేకరుల సమావేశంను ఏర్పాటు చేసి,బాలిక కిడ్నాప్‌కు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. మలక్‌పేట్ సలీమ్‌నగర్‌కాలనీ ఆర్‌టిఓ కార్యాలయంకు చెందిన సయ్యద్ జావీద్ (51),బాలాపూర్ షరీఫ్‌నగర్‌లోని ఫలాహ స్కూల్ ప్రాంతానికి చెందిన ఫైస్‌టా పర్వీన్ (40),ఉప్పల్ చిలకానగర్‌కు చెందిన పర్వీన్ భాను (40),చిలుకానగర్‌కు చెందిన జవాగి సునీతాకుమారి (50),చింతల్ భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన కప్పల రాజేంద్ర ప్రసాద్ (39)లుకల్సి అక్రమంగా బాలికలను తరలించి, అమ్మేందుకు ప్రత్యేకంగా ఓ గ్రూప్‌ను ఏర్పాటు చేసుకున్నారని,ఈ గ్రూప్‌లోనున్న వారంతా ఈనెల 18వ తేదిన మరియం సాధి అనే ఐదేళ్ళ బాలికను చాకచక్యంగా కిడ్నాప్‌చేసి, ఇతరులకు లక్ష 30వేలకు అమ్మివేసినట్లు డి.సి.పి. తెలిపారు. తన బిడ్డ కనిపించడంలేదంటూ బాలిక తల్లి



చంౖద్రయణ్‌గుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో. తమ పోలీసులు ప్రత్యేకంగా నిఘావేసి,అన్ని సి.సి.టి.వి.ల ఫుటేజీలను పరిశీలించి, ధర్యాప్తును వేగవంతంచేసి, ఏట్టకేలకు బాలికను కిడ్నాప్ చేసిన ఐదుగురు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి ఒక యాక్టివా బైక్,త్రీ వీలర్ ఆటో,ఆల్టో కారు, ఐదు సెల్‌ఫోన్లు,రూ. 76,000ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో బండ్లగూడ డివిజన ఏ.సి.పి. మనోజ్‌కుమార్ పర్యవేక్షణలో, చంద్రాయణ్‌గుట్ట ఇన్‌స్పెక్టర్ గురునాథ్ ఆధ్వర్యంలో,ఎస్.ఐ.లు బి. పోచయ్య, వి. శ్రీనివాస్, పి.సి. బి. ప్రవీణ్, ఎం.ఐలయ్య,కె.నందకిశోర్,డి. వేంకటేష్ గౌడ్,డి. నాగూర బాషా, హోంగార్డు అబ్దుల్ జబ్బార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలిక కిడ్నాప్ కేసును ఎంతో సమర్థవంతంగా చేపట్టినందుకు చంద్రాయణ్‌గుట్ట పోలీసులను డి.సి.పి. ప్రత్యేకంగా అభినందించి,తగిన రివార్డును అందజేసేందుకు నగర పోలీస్ కమీషనర్‌కు సిఫారసు చేస్తానని డి.సి.పి తెలిపారు.

# 'నేషినల్ టెక్నికల్ సింపోజియం'




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః నేషినల్ టెక్నికల్ సింపోజియం రెండురోజుల పాటు ఘనంగా నిర్వహించారు. జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ రాజన్నసిరిసిల్లాలో ఈ వేడుకలు జరిగాయి. నిర్మాణిక 2కే25(సివిల్ డిపార్ట్‌మెంట్), విద్యుయుత్రా (ఎలక్ట్రికల్), అభియాంత్రిక (మెకానికల్),సృష్టి(ఈసీ),యుద్విహావ్(సీఎస్‌ఈ)-వివిధ డిపార్ట్‌మెంట్స్ ఆధ్వర్యంలో ఈ సింపోజియం ఆద్యంతం ఉత్సాహభరితంగా,స్ఫూర్తివంతంగా నిర్వహించారు.నిర్మాణిక(సివిల్) 6 టెక్నికల్ ఈవెంట్స్‌ను నిర్వహించింది. టెక్నోవిజ్,కాడ్ క్లాష్,ప్రాజెక్ట్ ఎక్స్‌పో,కాంపిటేటివ్ ఎరినో, జియోమాట్రిక్స్, విశ్వాకర్మాస్ ఫోర్ట్-ఈవెంట్స్ జరిగాయి.నాన్‌టెక్నికల్ ఈవెంట్స్- మూవీ మ్యానియా,కప్ స్టాకింగ్,టగ్ ఆఫ్ వార్,బొక్షన్-ఈవెంట్స్ నిర్వహించారు.డాక్టర్ ఓబీవీ రమణయ్య (సీఎస్‌ఈ సీనియర్ ప్రొఫెసర్),టి.వేణుగోపాల్(కాలేజీ ప్రిన్సిపాల్),నిర్మాణిక2కే25ను ప్రారంభించారు. సింపోజియం విజయానికి కృషిచేసిన విద్యార్థులను వారు అభినందించారు.

## ఆలయ పూజలో పాల్గొన్న కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ క్రాంతి నగర్ కాలనీ నందు నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం గర్భాలయ గుమ్మం పూజ గురువారం ఉదయం పెద్ద ఎత్తున నిర్వహించారు. కార్యక్రమంలో చంపపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వింజమూరి రామానుజ చార్యులు వారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. అలాగే స్థపతి శ్రీనివాసాచారి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీలవాసుల సమక్షంలో గుమ్మం పూజ వైభవంగా జరిగింది.



కాశ్మీర్ బెహల్గాన్‌లో ఉగ్రవాద చర్యకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. తత్వం చారిటబుల్ ట్రస్ట్ , ఆదిశంకర భక్త సమాజం బైరాములగూడ లోని సువర్ణభారతి గోశాల నుండి ఈ ర్యాలీ జరిగింది.బీజేపీ తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి(మహిళామోర్చా పూర్వ రాష్ట్ర అధ్యక్షురాలు ) గీతామూర్తి,ట్రస్టు అధ్యక్షుడు పశర్లపాటి శ్రీనివాస్ బంగారయ్యశర్మ, తేలుకుంట్ల రమేశ్ గుప్త, సతీశ్, నిట్టల కిరణ్మయి, ద ర్శనం శర్మ ర్యాలీలో పాల్గొన్నారు. ఉగ్రవాదం నశించాలి -అంటూ నినాదాలు చేసారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# దేశం కోసం ప్రతి ఒక్కరు ఐక్యంగా నిలబడాలి

**- రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా కోశాధికారి, సీనియర్ నాయకులు తాత రవి**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: దేశం కోసం ప్రతి ఒక్కరు ఐక్యంగా నిలబడాలని, జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి ఖండించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా కోశాధికారి, సీనియర్ నాయకులు తాత రవి పేర్కొన్నారు. గురువారం జూబ్లీహిల్స్ లో మాట్లాడుతూ ప్రపంచం లోనే శాంతి దేశం గా పేరు గాంచి ఎన్నో దేశాలకు ఆదర్శమైన భారతదేశం లో ఇలాంటి చర్యలకు ప్రోత్సాహస్తున్న పాకిస్థాన్ పై అన్ని దేశాలు చర్యలు తీసుకొని సహాయం నిలిపివేయాలని రవి కోరారు. మన పని తప్ప వేరే దేశం కిన్హని కలిగించే ఆలోచన ఎప్పుడు భారత్ చేయదని, శాంతి కి మారుపేరైన భారత్ లో ఈ దాడికి పాల్పడ్డ వారిని పట్టుకొని బహిరంగంగా చంపాలని, మృతులకు నివాళి అర్పిస్తూ, మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు.

# జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్తి కుమార్**



కాప్రా, మేజర్ న్యూస్:జమ్మూ కాశ్మీర్ లోని అనంత నాగ్ జిల్లా పెహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్తి కుమార్ ఖండించారు. జమ్మూ కాశ్మీర్ వంటి అందమైన పర్యాటక ప్రాంతంలో ఇలాంటి ఘటన లు జరగటం దురదృష్టకరమ న్నారు. ఈ దాడిలో మరణిం చిన వారి కుటుంబాలకు సానుభూతిని తెలిపారు.గాయపడిన కుటుంబాలకు మెరుగైన చికిత్స అందించి బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు దాడికి బాధ్యు లైన వారిని వెంటనే పట్టుకొని ఉరిశిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు.

# బీజేపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




కాప్రా, మేజర్ న్యూస్: జమ్మూ కాశ్మీర్లోని పెహల్గాం హిందూ యాత్రికులపై పాకిస్తా న్ ప్రేరేపిత ఉగ్రవాదుల దాడి ని ఖండిస్తూ చర్లపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు చల్లా ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారం కుషాయిగూడ బస్ స్టాప్ వద్ద నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ తీవ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేసి, అమరులైన వారికి శ్రద్ధాంజలి ఘటించా రు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షుడు డి. నాదం సీనియర్ నాయకులు లిఎం. లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర నాయకులు కొమ్ము నర్సింగ్ రావు , కంటెస్టెడ్ కార్పొరేటర్ కే.సురేందర్ గౌడ్ ,టి.ఆనంద్ గౌడ్, రేగొండ వెంకటేశ్వర్లు, ఎం. గణేష్ ముదిరాజ్, గణేష్ గౌడ్ ,కె.నాగమణి, ఎన్. జనార్దన్, బి.శ్రీనివాస్ ముదిరాజ్,కే.విద్యాసాగర్, పవన్ కుమార్, సిహెచ్. శ్రీకాంత్, నాగపురి నవీన్, వెంకటేష్ యాదవ్ ,బండారి అనిల్ రత్నపురం వెంకటేష్, అప్పి నాయి, కళావతి తదితరులు పాల్గొన్నారు

# జైళ్ళలో సంస్కరణలు చేపట్టాలి ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశమంతటా జైళ్ళ ల్లో సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం చాలా ఉందని రిటైర్డ్ డిజిపి వికే సింగ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ప్రిసన్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రిటైర్డ్ అధికారులతో కలిసి ఆయన మాట్లాడారు. జైళ్లలో అధికారులు, సిబ్బంది మనస్ఫూర్తిగా పనిచేయడం లేదన్నారు. ప్రభుత్వాలు కోర్టులు, పోలీసులకు పెడుతున్న డబ్బు వ్యర్థం అవుతుందని అన్నారు. మొదటగా నేరస్తులకు సైకలాజికల్ ట్రీట్మెంట్ అవసరమని అన్నారు. ప్రిసన్ డెవలప్మెంట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. చాలా వరకు సిబ్బంది కొరత, ఆరోగ్య సదుపాయాలు లేక జైల్లు సతమతమవుతున్నాయని తెలిపారు.

# దర్గా స్కూల్ ప్రధానోపాధ్యాయుడిని వెంటనే అరెస్టు చేయాలి

## మాదాపూర్ డిసిపికి పిర్యాదు చేసిన ప్రకాష్ కారత్




శేరిలింగంపల్లి మండల పరిధిలోని దర్గా హై స్కూల్ ప్రధానోపాధ్యాయున్ని ఎస్.కె తాజ్ బాబుకు వెంటనే అరెస్టు చేయాలని కె వి పి ఎస్ శేరిలింగంపల్లి జోన్ కమిటీ ఆధ్వర్యంలో బాధితురాలతో కలిసి డిసిపికి వినతిపత్రాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి మండలం పరిధిలోని దర్గా హైస్కూల్లో ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఎస్ కే తాజ్ బాబు ప్రైమరీ స్కూల్ లో వాచ్మెన్ గా పనిచేస్తున్న లక్ష్మి అనే మహిళను లైంగికంగా, కులం పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. గత నెల 28వ తారీఖున రాయదుర్గం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినప్పటికీ ఇప్పటివరకు హెడ్మాస్టర్ ను అరెస్టు చేయకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితురాలికి న్యాయం చేయాలని వినతిపత్రంలో కోరామని తెలిపారు. డిసిపి వినీత్ వెంటనే స్పందించి ఏసిపి శ్రీకాంత్ ను పిలిచి ఈ కేసును త్వరగా సాల్వ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితురాలు లక్ష్మి ,కెవిపిఎస్ శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు

# నాచారంలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

కాప్రా, మేజర్ న్యూస్: నాచారంలో 70 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టబోయే సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేకర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అలాగే రవీంద్ర నగర్ సాయిబాబా గుడి కమాన్ నుండి సుమారు 200 మీటర్ల మేర పాడైన రోడ్డు స్థానంలో 20 లక్షల రూపాయలతో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ అసిస్టెంట్ ఇంజనీర్ కీర్తి వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, కాలనీవాసులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రెండో రోజు కొనసాగిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నిరసన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కు క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం రెండో రోజు కూడా స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం ఎదుటనే చెట్టు కింద టేబుల్, కుర్చీ వేసుకొని ప్రజా సమస్యలను తెలుసుకుంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జెఎసి వెంకన్న , మేకల రాముయాదవ్,మురుగేష్ , శ్రీనివాస్ గౌడ్, ఉస్మాన్, ఉప్రశీ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు కింద నిరసన ఎలా...ఎమ్మెల్యే గారూ...? : మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్



- నాలాలు కబ్జాలు చేసి బార్‌లు నడుపుతున్నారు...వాటిని కూల్చివేసి క్యాంపు ఆఫీసు కట్టుకోండి
- లేదంటే నా కార్యాలయం ఇస్తా...
- వాడుకోండి...ఎమ్మెల్యే గారూ

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: చెట్టు కింద కూర్చోవడం ఎందుకు ఎమ్మెల్యే గారూ...? మీకు తెలుసో...లేదో... మల్కాజిగిరిలో... కొందరు నాయకులు నాలాలు కబ్జాలు చేసి...బార్ లు కట్టి నడువు తున్నారు...అవి తొలగించి...మీ కోసం క్యాంపు ఆఫీసు కట్టుకోలేరా....? అని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ ప్రశ్నించారు. రెండో రోజు కూడా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చెట్టు కింద కూర్చుని నిరసన వ్యక్తం చేయడంతో కార్పొరేటర్ విస్మయం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం శివపురి కాలనీలో కార్పొరే టర్ శ్రవణ్ మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే గారూ...మీరంటే నాకు చాలా అభిమానం. చెట్టు కింద కూర్చొని నిరసన ఎందుకు సార్...? మల్కాజిగిరిలో నాలాలు కబ్జాలు చేసి నాయకులు బార్ లు కట్టారు. అవి ప్రభుత్వ స్థలాలే గదా...కబ్జా స్థలాలో కట్ట డాలు తొలగించి, క్యాంప్ ఆఫీస్ కట్టు కోండి. లేదంటే శివపురిలోని నా స్వంత కార్యాల యం ఉంది...మీకు ఇస్తాను వాడుకోవాలని కార్పొరేటర్ కోరారు. మల్కాజిగిరి లోని కార్పొరేటర్ లు ఎవరికి ప్రభుత్వం తరువున కార్యాలయాలు కేటాయించ లేదు..మేము ప్రజాప్రతినిధులమే కదా..? మేము కూడా ప్రజల కోసం మా స్వంత డబ్బులు వెచ్చించి, ప్రైవేట్ భవనాలలో ఈ ఐదేళ్లుగా ప్రజలకు సేవలందిస్తున్నామని తెలిపారు. మల్కాజిగి రి చౌరస్తాలోని ఇందిరా మహిళ భవన్ లో గతంలో తన (కార్పొరేటర్ ) కు కార్యాలయం కేటాయించారు. అది చూసి ఓర్వలేని కొంద రు నాయకులు, అప్పట్లో ఆ కార్యాల యం నన్ను వినియోగించకుండా చేశారు..డివిజన్ కార్పొరేటర్ కు కేటాయించిన ప్రభుత్వ కార్యాలయాన్ని నాకు కాకుండా చేశారు... అయినా ఫరవాలేదు. నా స్వంత డబ్బులతో శివపురి కాలనీలో కార్పొరేటర్ కార్యాలయం ఏర్పాటు చేసుకున్నానని మీరు వినియోగిం చుకోవచ్చునని కోరారు. నాలా కబ్జాలు చేసి బార్ లు కట్టిన నాయకులు ఇప్పుడు మీ వెంట తిరుగుతున్నారు. జరా నాలా కబ్జాలు తొలగించి, ఆ స్థలాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసుకోవాలని కార్పొరేటర్ శ్రవణ్ హితవు పలికారు.

# పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ క్యాండిల్ ర్యాలీ




హైదరాబాద్ మేజర్ న్యూస్ :: దేశవ్యాప్తంగా ఉన్న మదర్స లోనే ఉగ్రవాదాన్ని పెంచి పోషించే విధంగా వ్యవహరిస్తున్నారని వాటిపైన ప్రతి ఒక్కరు కన్ను వేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క మధుసూదన్ భాగ్యలక్ష్మి రెడ్డి అన్నారు.మూసారాంబాగ్ డివిజన్ పరిధిలోని శాలివాన్ నగర్ లో వాకింగ్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలోజమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాద ఘటనలకు నిరసనగా మూసారాంబాగ్ భాష్యం స్కూల్ నుండి టీ జంక్షన్ వరకు క్యాండిల్ ర్యాలీని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అమాయక ప్రజలను కాల్చి చంపిన ఉగ్రవాదులను నడిరోడ్డులో కాల్చి చంపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ ని సైతం మనమే ఆధీనంలోకి తీసుకొని పాకిస్తాన్ కు బుద్ధి చెప్పాలని పిలువునిచ్చారు.ఈ కార్యక్రమంలో వాకింగ్ క్లబ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాంచందర్, జనరల్ సెక్రెటరీ కమలాకర్ మరియు అసోసియేషన్ నెంబర్స్ స్థానిక నేతలు ప్రజలు పాల్గొనడం జరిగింది...

# ఇందిరానగర్‌లో రోడ్ నెం.1లో ఇష్టానుసారంగా నిర్మాణం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ రోడ్ నెం. 1 లో ప్రభుత్వ అనుమతులను పక్కనపెట్టి నాలాకు దగ్గరలోనే పరిమితులను మించి ఇష్టానుసారంగా నిర్మాణం కొనసాగిస్తున్నారు అని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ నిర్మాణం పై టౌన్ ప్లానింగ్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందించాలని, విద్యార్థులు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని సంబంధిత ఉపాధ్యాయుని పర్యవేక్షణలో విద్యార్థులకు ప్రత్యేకంగా తరగతులు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ఆదేశించారు. గురువారం బాచుపల్లిలోని జగద్గిరిగుట్టలోని టీజీఎస్ డబ్ల్యూఆర్ ఈఐఎస్ స్కూల్, బాలికల డిగ్రీ కళాశాలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తా తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి వి ఎస్ అళగు వర్షిణి ఐఏఎస్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకాగ్రతతో చక్కగా చదువుకుని తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. ఏవైనా సందేహాలు ఉంటే ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. పక్కనే ఉన్న డంపింగ్ యార్డ్ ను త్వరలోనే అక్కడి నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : వరంగల్లో నిర్వహించే రజతోత్సవ సభకు కుత్బుల్లాపూర్ నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పార్టీ శ్రేణులకు పిలువునిచ్చారు. గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 గాజులరామారం డివిజన్ కు చెందిన ఉద్యమకారులు, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, డివిజన్ యూత్ అధ్యక్షులు తెలంగాణ సాయిల ఆధ్వర్యంలో వేర్వేరుగా రూపొందించిన ఛలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుక వాల్ పోస్టర్ లను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్టీ నుంచి ఏ కార్యక్రమం నిర్వహించిన, ఏ పిలువునిచ్చిన భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేస్తారని గాజుల రామారం డివిజన్ కు ఒక మంచి పేరు ఉందన్నారు. ఎప్పటిలాగే ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతీ నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, స్థానిక నాయకులు ప్రసాద్, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

## రెనాల్ట్ భారతదేశంలో తన పరివర్తన వ్యూహాన్ని పునర్నిర్మించేందుకు కొత్త డిజైన్ సెంటర్‌ను ప్రారంభించింది



హైదరాబాద్ , మేజర్ న్యూస్: రెనాల్ట్ ఇండియా, రెనాల్ట్ గ్రూప్‌కి పూర్తిగా చెందిన అనుబంధ సంస్థ, చెన్నైలోని రెనాల్ట్ డిజైన్ సెంటర్ ప్రారంభోత్సవంతో పాటు, చెన్నైలో గురువారం ప్రారంభించిన కొత్త రెనాల్ట్ డిజైన్ సెంటర్, ఈ పరివర్తనకు శుభారంభం చేకూర్చడంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా, "మేక్ ఇన్ ఇండియా" ఫౌండేషన్‌కు అనుగుణంగా "డిజైన్ ఇన్ ఇండియా" అనే రెనాల్ట్ ఆశయాన్ని వేగవంతం చేయడంలో కూడా ప్రధాన భూమిక పోషిస్తుంది. ఇది ప్రత్యేకంగారెనాల్ట్ నిస్సాన్ టెక్నాలజీ %cd% బిజినెస్ సెంటర్ ఇండియా సమీపంలో ఉన్నందున, ఈ సెంటర్‌ను ఒక శ్రేష్ఠతా కేంద్రంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం ఎంతో ప్రత్యేకమైనదిగా, స్థానికంగా ప్రేరేపితమైనదిగా ఉంటుంది. దీని ప్రత్యేకతలను అర్థం చేసుకోవడానికి, అవసరాలను వినడానికి, బలాల నుంచి అభివృద్ధి చెందడం కోసం ప్రత్యేక డిజైన్ స్టూడియో ఉండటం అత్యవసరం. చెన్నైలోని రెనాల్ట్ డిజైన్ సెంటర్ భారత మార్కెట్‌కి అనుకూలమైన మోడల్స్ మరియు కాన్సెప్ట్‌లు అభివృద్ధిపై దృష్టి సారించడమే కాక, రెనాల్ట్ గ్రూప్ యొక్క గ్లోబల్ ప్రాజెక్టులకు కూడా పునాదిగా నిలుస్తుంది. స్థానిక ప్రతిభను మరియు లోతైన అంతరదృష్టిని వినియోగించుకోవడం ద్వారా, ఈ కేంద్రం రెనాల్ట్ భవిష్యత్ మొబిలిటీ పరిష్కారాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించనుంది. %=చీడీజ×% శ్రేష్ఠతా కేంద్ర హృదయంలో వ్యూహాత్మకంగా ఉండటం వలన, విభాగాల మధ్య గట్టి సహకారానికి, అలాగే డిజైన్‌ను ఇంజినీరింగ్ మరియు వినూత్న ప్రక్రియల్లో వేగంగా ఏకీకృతం చేయడానికి ఇది అనుకూలంగా మారుతుంది," అని మిస్టర్. లారెన్స్ వాన్ డెన్ అకర్, చీఫ్ డిజైన్ ఆఫీసర్, రెనాల్ట్ గ్రూప్ పేర్కొన్నారు. "ది లాంచ్ ఆఫ్ ది 'రెనాల్ట్. రీథింక్' వ్యూహం భారతదేశంలో రెనాల్ట్‌కు కొత్త శకానికి నాంది పలికింది. అతిపెద్ద %=డణ% సెంటర్, తయారీ యూనిట్, అత్యంత స్థానికీకరించిన సరఫరా గొలుసు మరియు ఇప్పుడు అతిపెద్ద డిజైన్ కేంద్రాలలో ఒకటైన యూరోపియన్ కార్ల తయారీదారులలో అత్యంత భారతీయుడిగా ఉన్నందుకు మేము గర్విస్తున్నాము. చెన్నైలో కొత్త డిజైన్ సెంటర్ ప్రారంభించడం రెనాల్ట్ ఇంటర్నేషనల్ గేమ్ ప్లాన్ 2027 విస్తరణలో కీలక పాత్ర పోషిస్తుంది. దేశంలోని మా వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి మా బ్రాండ్, ఉత్పత్తి స్థానాలు మరియు కస్టమర్ అనుభవాన్ని పునర్నిర్వచించడమే మా నిబద్ధత, అందువల్ల మేము ఇటీవల భారతదేశంలోని చెన్నైలో కొత్త 'ఆర్ స్టోర్' యొక్క ప్రపంచ ప్రవేశాన్ని చూశాము," అని మిస్టర్. వెంకట్రామ్ మామిల్లపల్లి, కంట్రీ సిఇఒ మరియు మేనేజింగ్ డైరెక్టర్, రెనాల్ట్ ఇండియా ఆపరేషన్స్ అన్నారు.

## ఉగ్రదాడిలో మృతి చెందిన పర్యాటకులకు ఘన నివాళి




హైదరాబాద్, మేజర్ న్యూస్: జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో మృతి చెందిన పర్యాటకులకు బేగంపేటలోని బాలయోగి పర్యాటక భవన్‌లో ఉన్న టూరిజం ప్లాజాలోని టూరిజం ఆపరేటర్లు ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మృతుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఆయా కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటువంటి దాడులను ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఈ సందర్భంగా టూరిజం కార్యదర్శి స్మితా సబర్వాల్ మాట్లాడుతూ ఇది ఒక అమానీవయ చర్యగా అభివర్ణించారు. ఇది అత్యంత హేయమైన చర్య అన్నారు. ముష్కరులకు నాగరిక సమాజంలో జీవించే అర్హత లేదన్నారు. ఈ సంతాప సభలో రమేష్ అయ్యంగార్, సుబ్బారావు, వెంకటేశ్వరరావు, వీరేంద్ర సింగ్ రానా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

**ప్రొఫెసర్ సింహాద్రి, సమాజ్ వాది పార్టీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు**



కాప్రా, మేజర్ న్యూస్: భారత పర్యాటకులపై కాశ్మీర్ లోని పహల్గాం/బైసరాన్ లోయలో ఉగ్రవాదులు జరిపిన దాడిహేయమైన చర్య అని సమాజ్ వాది పార్టీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ సింహాద్రి అన్నారు. ఉన్మాదుల దాడిలో 26 మంది భారతీయులను పొట్టన పెట్టుకోవడం చాలా బాధాకరమని, ఇది ప్రపంచ మానవాళికే గొడ్డలి పెట్టు అని ఈ దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో పాల్గొన్న 6 టెర్రరిస్టులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని, దుఃఖంతో విలపిస్తున్న మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. భారతీయ పర్యాటకులను కాపాడే క్రమంలో టెర్రరిస్టుల బుల్లెట్లకు బలైన సయ్యద్ ఆదిల్ హుస్సేన్ షా సాహసాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# కెసిఆర్ జాతిపిత కాదు... జ్యూస్ పిత

**తెలంగాణ ఉద్యమకారుల సంఘం గౌరవ అధ్యక్షుడు పిడమర్తి రవి ఆరోపణ**

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ జాతిపిత కాదని ఆయన జ్యూస్ పిత అని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పిడమర్తి రవి ఆరోపించారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఉద్యమకారులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం దొంగ ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ ఉద్యమకారులను , తెలంగాణ కోరుకున్న ప్రజలందరినీ మోసం చేసి జ్యూస్ తాగి దీక్ష విరమించాడని అన్నారు. జూసు తాగి దొంగ దీక్ష చేసిన కేసీఆర్ జాతిపిత కాదు , జ్యూస్ పీత అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు ఇన్నయ్య, ఆలే నరేందర్, ప్రొఫెసర్ జయశంకర్, జిట్టా బాలకృష్ణారెడ్డి, కేకే మహేందర్ రెడ్డి,విజయశాంతి, ఈటెల రాజేందర్, ఇలా అనేకమంది ఉద్యమకారులను మోసం చేసిన కల్వకుంట్ల కుటుంబం తమది ఉద్యమకారుల పార్టీ అని అనడానికి అర్హత లేదని అన్నారు. టిఆర్ఎస్ పార్టీలోకి వలస వచ్చిన కార్పోరేట్ శక్తులు తప్ప, తెలంగాణ ఉద్యమకారులు ఎవరూ లేరని ఆరోపించారు. కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఆయన పాత్ర శూన్యమని ఆయన విదేశాల్లో ఉన్నారని కేవలం రాష్ట్రం వచ్చే ముందు తెలంగాణకు వచ్చి ఉద్యమకారుల వలె కలరింగ్ ఇచ్చుకుంటున్నారని అన్నారు. కల్వకుంట్ల కవిత బంతిపూలతో ఉద్యమం చేస్తే తెలంగాణ రాష్ట్రం రాలేదని, తెలంగాణ రాష్ట్రం తెచ్చింది సబ్బండ వర్గాలు మాత్రమేనని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ బానిసలే ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎవరు వజ్రోత్సవ సభకు వెళ్లొద్దని అన్నారు. భారతదేశంలో సిద్ధాంతం లేని ఏకైక ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని అన్నారు. కానీ ఎలాంటి



సిద్ధాంతం లేకుండా కేవలం లక్షల కోట్లు సంపాదించుకోవాలని ఆలోచనతో పుట్టుకొచ్చిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు.

కల్వకుంట్ల కవిత పూలే విగ్రహం కోసం అనేక ఉద్యమాలు చేస్తున్నట్లు నాటిస్తున్న ఆమె నిజంగా బీసీలపై అభిమానం ఉంటే పార్టీ అధ్యక్ష పదవి బీసీలకు లేదా ఎస్సీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు ప్రాధాన్యత లేకుండా పార్టీ పదవులు లేకుండా వజ్రోత్సవ సభ ఎందుకు నిర్వహిస్తున్నారు అర్థం కావడం లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వజ్రోత్సవ సభకు తెలంగాణ ప్రజలు ఎవరు వెళ్లొద్దని పిలుపునిచ్చారు.

తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ గా డాక్టర్ బొమ్మెర స్టాలిన్ ను నియమిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు ఎండి రహీం, గుడిపల్లి రవి, పద్మశాలి రాజు, భుదాల బాబురావు, బోరెల్లి సురేష్, ఎర్రమళ్ళ మొగులయ్య,నక్క మహేష్, వరలక్ష్మి, జోగు గణేష్, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ ఎలక్ట్రానిక్స్‌కు ముగ్గురు గీతం విద్యార్థుల ఎంపిక

**ఫిక్స్‌డ్ టర్మ్ ఇంజనీర్స్ (ఈ-II గ్రేడ్) పదవులకు ఎంపిక**


Bhattu Saisrija


Gayatri Rachana Tripurana


Kakkireni Manikanta

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు విద్యార్థులు మరో ఘనత సాధించారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ లోని ఈసీఈ విభాగం చివరి ఏడాది విద్యార్థులు ముగ్గురు ప్రాంగణ నియామకాలలో రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్)కు ఎంపికైనట్టు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. భట్టు సాయిశ్రీజ,గాయత్రి రచన త్రిపురాణ, కక్కిరేణి మణికంఠ -ఐదు సంవత్సరాల పదవీ కాలానికి ఫిక్స్ డ్ టర్మ్ ఇంజనీర్స్ (ఈ-%××% గ్రేడ్)గా ఎంపికైనట్టు తెలియజేశారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో బీఈఎల్ నిర్వహించిన రాత పరీక్ష, వ్యక్తిగత ఇంటర్వ్యూల వంటి కఠినమైన ప్రాంగణ నియామక ప్రక్రియ ద్వారా ఆ ముగ్గురిని ఎంపిక చేశారన్నారు. ఈ సమాచారాన్ని అధికారికంగా బీఈఎల్ మేనేజర్ (హెచ్ఆర్) సభ్య కార్యదర్శి ఏప్రిల్ 23న అధికారిక లేఖ ద్వారా గీతం హైదరాబాదులోని కెరీర్ గైడెన్స్ సెంటర్ (సీజీసీ)కి తెలియజేశారన్నారు. ఈ అద్భుతమైన విజయాన్ని సాధించిన విద్యార్థులను గీతం నాయకత్వం హృదయపూర్వకంగా అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.ఆర్.శాస్త్రి, సీజీసీ డైరెక్టర్ డాక్టర్ కె.మమత రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ టి.లోకేష్, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి తదితరులు వారిని అభినందించినట్టు తెలిపారు. ఈ మైలురాయి గీతం విద్యా నైపుణ్యం పట్ల నిబద్ధత ను, అసాధారణమైన కెరీర్ అవకాశాలతో విద్యార్థులను శక్తివంతం చేయడమే గాక, పరిశ్రమ తో ఉన్న దాని బలమైన అనుబంధాన్ని కూడా వెల్లడిస్తోందన్నారు.

## నవ జీవన అనాధ ఆశ్రమంలో హైదరాబాద్ యూత్ అసెంబ్లీ సభ్యుల సాఫ్ట్ స్కిల్స్ సమావేశం కార్యక్రమం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: సామాజిక సేవలో ముందుండి పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారంచుట్టిన హైదరాబాద్ యూత్ అసెంబ్లీ సభ్యులు నగరంలోని నవ జీవన అనాధ ఆశ్రమంను ప్రత్యేకంగా సందర్శించి, అక్కడ నివసిస్తున్న పిల్లలకోసం ప్రత్యేకంగా సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులకు ప్రత్యేకంగా ఆత్మ విశ్వాసం,సమస్యల పరిష్కారం,నైపుణ్యాలు, కార్యనిర్వాహణ సామర్థ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్,సహకారంతో పనిచేయడం వంటి కీలక అంశాలపై చిన్నారులకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. పిల్లలు నిత్యం ఉత్సాహంగా, పాల్గొనడమేగాక, తమ ఆలోచనలనుకూడ పంచుకోవడంవల్ల,చిన్నారుల్లో నూతన చైతన్యం వెల్లువికింది. ఈ సందర్భంగా హైదరాబాద్ యూత్ అసెంబ్లీ సభ్యులు మాట్లాడుతూ సమాజానిక తాము ఇచ్చే ప్రతి చిన్న సేవ,ఒక వెలకట్టలేని మార్పుకు దారితీస్తుందని తాము విశ్వసిస్తున్నట్లు వారు చెప్పారు. నవ జీవన అనాధ ఆశ్రమంలోని పిల్లల్లో మంచి శ్రద్ధ,నేర్చుకునే ఆసక్తి ఎంతో కనిపించిందని, ఇలాంటి కార్యక్రమాలద్వారా తాము మరిన్ని యువతనుకూడా సమాజ సేవపట్ల ప్రేరేపించేలా తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంద్వారా పిల్లల్లో ఆత్మ విశ్వాసాన్ని,ప్రొఫెషనల్ స్కిల్స్ నేర్చుకునే ఆసక్తిని పెంపొందించడమేగాక, వారికి మంచి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే అవకాశం కూడ కలిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుస్థిర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని,హైదరాబాద్ యూత్ అసెంబ్లీ సభ్యులు సమాజాభివృద్ధికోసం ఇలాంటి మరెన్నో ప్రాజెక్టులను చేపట్టేందుకు సిద్ధంగా ఉండని,యువత తలుచుకుంటే సమాజాన్ని మార్చే శక్తి ఉందని,అందుకు తమ యూత్ అసెంబ్లీ ఎప్పటికి సిద్ధంగా ఉండి,ముందడుగు వేస్తుందన్నారు.

## కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి హేయమైన చర్య

**- బీజేపీ నాయకులు డి.లక్ష్మణ్ రెడ్డి**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడి హేయమైన చర్య అని బీజేపీ యూసఫ్ గూడ సీనియర్ నాయకులు డి. లక్ష్మా రెడ్డి పేర్కొన్నారు. భారత్ ని ధైర్యం లేక ఇలాంటి పిరికి చర్యలకు పాల్పడుతున్నారని, ప్రపంచం లో ఉగ్రవాదులు ఎక్కడ దాగిన వెతికి వెతికి వేటాడే పరిస్థితి వస్తుందని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాల్సిన విషయం ఉందన్నారు. మృతి చెందిన పర్యాటకులకు నివాళి అర్పిస్తూ మృతుల కుటుంబాలకు లక్ష్మణ్ రెడ్డి సంతాపం తెలియజేశారు.

## ఉగ్రవాదుల దాడిపై ఆగ్రహం : తెలంగాణ జనసమితి




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని తెలంగాణ జనసమితి ఖండించింది. ఈమేరకు హైదరాబాద్ కమిటీ కార్యాలయంలో అధ్యక్షుడు ఎం.నరసయ్య పార్టీ కార్యకర్తల సమావేశంలో ఈ ప్రకటన చేసారు. ఈ కార్యక్రమంలో బి.రామచందర్, మహమ్మద్ అబ్దుల్, సయ్యద్ ఇస్మాయిల్, సురేశ్‌కుమార్, హనుమంతుగౌడ్, భాష,రసూల్, మాణిక్యం, భాస్కర్, అశ్వక్, గోవింద్‌సింగ్, పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సత్యసాయిబాబా వర్ధంతిని పురస్కరించుకుని సత్యసాయి సేవా సంస్థ కాచిగూడ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రం ఎదురుగా ఉన్న పార్కు వద్ద అన్నదానం నిర్వహించారు.కామేశ్‌కుమార్ ముదిరాజ్, బాలసాయి, ఉదయ్‌కుమార్, శశికళ,అనురాధ, ఇందరా,సుధ, డా.భరత్,దివ్యశ్రీ,కార్తీక్,దర్శన్,అమర్‌లు పాల్గొన్నారు.

## 'గ్రామీణపేదలకు ఉపాధి అవకాశాలను పెంచాలి'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఎస్వీకే బాగ్‌లింగంపల్లిలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. పలుకార్మికసంఘాల నేతలు పాల్గొన్నారు. బీజేపీ కార్పొరేట్,హిందూత్వ మనువాద విధానాలు,గ్రామీణ ధనిక వర్గానికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలందరికి ఐక్యం చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 20నప్రారంభమైన ఈ క్యాంపియన్ మే 20వరకు గ్రామీణ బందునుపాటించాలని నేతలు కోరారు. ఆహార భద్రత,ఉపాధి హామీ చట్టరక్షణ,వ్యవసాయ రంగాన్ని కాపాడుకునేందుకు పోరాడాలని సమావేశం పిలుపునిచ్చింది. ఎస్.వెంకట్, కిరణ్, కాంతయ్య, నాగయ్య, పద్మ,ప్రసాద్,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.గ్రామీణపేదలకు ఉపాధి అవకాశాలను పెంచాలని కోరారు.

## కాలేయ ఆరోగ్యం పట్ల అప్రమత్తత అవసరం

**డా. శరత్ పుట్ట, కన్సల్టెంట్ హెడ్ - హెపటాలజీ, అపోలో హాస్పిటల్స్**



హైదరాబాద్,మేజర్ న్యూస్: మన శరీరంలో అత్యంత శ్రమతో పనిచేసే అవయవాలలో కాలేయం ఒకటి. ఇది పోషకాలను శోషించడం, విషపదార్థాలను ఫిల్టర్ చేయడం, హార్మోన్ల నియంత్రణ, రోగ నిరోధక వ్యవస్థకు తోడ్పడటం వంటి 500కిపైగా ముఖ్యమైన కర్మలను నిశ్శబ్దంగా నిర్వహిస్తుంది.అయినప్పటికీ, కాలేయ సంబంధిత వ్యాధులు చాలా తరచూ చివరి దశలో మాత్రమే గుర్తించబడతాయి. భారతదేశంలో జీవనశైలి మార్పులు, అధిక కొవ్వు తినుబండారాలు, మోతాదుకు మించి మద్యం సేవ, ఒబెసిటీ, వైరల్ హెపటైటిస్ వలన కాలేయ వ్యాధులు పెరుగుతున్నాయి. ఈ మధ్యకాలంలో, మద్యం తీసుకోని వారి దగ్గర కనిపించే 'ఫ్యాటి లివర్' అనేది అత్యంత సాధారణ కాలేయ సమస్యగా మారింది. ఇది దేశంలోని నాలుగు మందిలో ఒకరికి, చిన్న పిల్లలు కిషోరులు సహా, కనిపిస్తోంది.

ఈ నేపథ్యంలో, వరల్డ్ లివర్ డే సందర్భంగా అపోలో ఆసుపత్రి ,జూబ్లీ హిల్స్, హైదరాబాద్ లోని వైద్యులు కాలేయ ఆరోగ్యం పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని సూచిస్తున్నారు. త్వరిత స్క్రీనింగ్, జీవనశైలి మార్పుల ద్వారా కాలేయ సంబంధిత వ్యాధులను ముందుగా గుర్తించి నివారించవచ్చు.

ఆరోగ్యకరమైన కాలేయం కోసం 8 ముఖ్యమైన నియమాలు:

ఆరోగ్యకరమైన బరువును నిర్వహించండి %-% అధిక బరువు వల్ల ఫ్యాటి లివర్ రావడం సాదారణం.ప్రతిరోజూ వ్యాయామం చేయండి %-% కనీసం 30 నిమిషాల వేగమైన నడక లేదా యోగా..ఆహారాన్ని జాగ్రత్తగా ఎంపిక చేయండి %-% చక్కెర, సంక్లిష్ట కొవ్వులు, ఎర్ర మాంసం, వేయించిన పదార్థాలు తగ్గించండి. మద్యం పరిమితంగా తీసుకోండి %-% అప్పుడప్పుడు ఎక్కువగా తాగడం కూడా హానికరం. స్వయంగా మందులు తీసుకోవద్దు %-% పైన్కిల్లర్లు, హెర్బల్ సప్లిమెంట్స్ అధికంగా తీసుకోవడం వల్ల కాలేయానికి నష్టం. హెపటైటిస్ ఏ,బి వ్యాధులకు వ్యాక్సిన్ తీసుకోండి. పరీక్షలు చేయించుకోండి %-% డయాబెటిస్, ఒబెసిటీ ఉన్నవారు లేదా కుటుంబంలో కాలేయ వ్యాధుల చరిత్ర ఉన్నవారు తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవాలి. రేజర్లు లేదా సూదులు ఇతరుల తో పంచుకోకండి %-%ఇవి హెపటైటిస్ వైరస్ ను వ్యాపింపజేస్తాయి.

## సన్న బియ్యం లబ్దిదారుల

**ఇంట్లో భోజనం చేసిన మాజీ కార్పొరేటర్ మపావని మణిపాల్ రెడ్డి**



కాప్రా, మేజర్ న్యూస్: సన్న బియ్యం లబ్దిదారులైన శివసాయినగర్ లోని కుందనపల్లి బాలమణి నరసింహ ఇంట్లో గురువారం ఏఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సన్న బియ్యం పథకం పేదలకు గొప్ప వరమన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సన్నబియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పేదల పక్షపాతిగా సన్న బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు పెద్ది నాగరాజు, నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు నడిపిన 1275 మంది మైనర్లపై కేసులు నమోదు చేసిన నగర ట్రాఫిక్ విభాగం పోలీసులు.



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మైనర్లుసైతం ద్విచక్రవాహనాలను అతివేగంగా, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల భరతం పట్టేందకు నగర ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో జంట నగరంలో మే,5వ తేదినుంచి తమ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించి,ఏకంగా 1275 కేసులను నమోదు చేయడమేగాక,35 వాహనాల రిజిస్ట్రేషన్లను ఓ ఏడాదిపాటు రద్దు చేయడం జరిగిందని నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ జోయల్ డేవిస్ తెలిపారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా బుధవారం జంట నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా మైనర్లు నడుపుతున్న ద్విచక్రవాహనాలను పట్టుకుని,అట్టి వాహనాలమీద కేసులు నమోదు చేయడం జరిగిందని ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ తెలిపారు. .

## రోడ్డు నిర్మాణంలో నాణ్యత తప్పనిసరి

**కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించడం తప్పనిసరి అని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. గురువారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ లో రూ 42 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి సహకారంతో డివిజన్ పరిధిలోని అన్ని కాలనీ లలో అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నానని తెలి పారు. అభివృద్ధి పనులకు డివిజన్ ప్రజలు ఎల్లవేళలా తమ సంపూర్ణ సహకారం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆ ర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాముయాదవ్, మల్లికా ర్జున నగర్ కాలనీ ప్రతినిధులు వెంకటయ్య, అచ్యుతరావు, గోపాల్ రెడ్డి, సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## ఇద్దరు బంగ్లా దేశీయులను-నలుగురు నగరవాసులను పట్టుకున్న నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నకిలీ పత్రాలు సృష్టించి, ఆధార్‌కార్డు,ఓటర్ కార్డులను తయారుచేసుకుని బంగ్లా దేశ్‌నుంచి ఆక్రమంగా పశ్చిమ బెంగాల్ సరిహద్దునుంచి చాకచక్యంగా నగరానికి విచ్చేసి, ఆధార్ కార్డును,ఓటర్ కార్డు, బర్త్ సర్టిఫికేట్‌ను సృష్టించి,నగరంలో అక్రమంగా తిష్టవేసిన ఇద్దరు బంగ్లా దేశస్తులను, మరో నలుగరు నగరవాసులను నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకుని,వారివద్దనుంచి నకిలీ ఆధార్‌కార్డు,బంగ్లాదేశ్ నకిలీ పాస్‌పోర్ట్ కాపీ,నకిలీ బర్త్ సర్టిఫికేట్,ఓటర్ కార్డు,ఏడు సెల్‌ఫోన్లు,ఓ ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నగర టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్. సుధీంద్ర తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....బంగ్లాదేశ్ నివాసి,నగరంలోని మలక్‌ఏట్‌లోని సలీమ్‌నగర్‌లో నివసిస్తున్న మహ్మద్ హనీబుల్ (25)ఆక్రమంగా భారత్‌లో చొరబడి,నగరానికి విచ్చేసి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని, మరో నిందితుడు బంగ్లాదేశ్‌కు చెందిన రోహన్ సాహ మలక్‌పేట్‌లోని సలీమ్‌నగర్‌లో తిష్టవేసి,అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ఆయన చెప్పారు. వీరిద్దరికి మలక్‌పేట్ అక్బర్‌బాగ్‌కు చెందిన మహ్మద్ ముఖీద్ (39) పాన్‌షాప్‌ను నడుపుతుంటాడు,చాదర్‌ఘాట్‌కు చెందిన డి.టి.పి. ఆపరేటర్ టి. సాయి కిరణ్ (50),చంచల్‌గూడకు చెందిన జి. రజినీకాంత్ (46), నార్సింగికి చెందిన డి. సుధీర్‌కుమార్ (27)నార్సింగి మున్సిపాలిటీలో సానిటేషన్ విభాగంలో ఆవుట్ సోర్సింగ్‌కింద కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన చెప్పారు. బంగ్లాదేశ్‌నుంచి అకమంగా నగరానికి చేరుకున్న వీరికి ఈ న గర శివారు ప్రాంతాలకు చెందిన ఈ నలుగురుకల్సి బంగ్లాదేశస్థులకు నకిలీ ఆధార్‌కార్డును,నకిలీ బర్త్ సర్టిఫికేట్‌ను,నకిలీ ఓటర్ కార్డునుసైతం అందించడంలో కీలక పాత్రను పోషించడంతో, ఏ-1 స్విగ్గీ,జుమోటోల్లోకూడ విధులు నిర్వహించి,ఏకంగా నగరానికి చెందిన ఓ మహిళనుసైతం వివాహం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ప్రత్యేకంగా మలక్‌పేట్ పోలీసులతోకల్సి దాడులు నిర్వహించిన నగరంలో ఆక్రమంగా నివసిస్తున్న బంగ్లా దేశీయులను, మరో నలుగరు నగర శివారు ప్రాంతాలకు చెందిన వారిని పట్టుకుని,వారిని విచారణ నిమిత్తం మలక్‌పేట్ పోలీసులకు అప్పగించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో జోన్ ఇన్‌స్పెక్టర్,ఎస్.ఐ.లు, మలక్‌పేట్ పోలీసులు పాల్గొన్నారు.

# ఆటోనగర్‌లో మేడే పోస్టర్ ఆవిష్కరణ

● నాటి అమర వీరుల స్ఫూర్తిని నిలబెడదాం ● లేబర్ కోడ్‌లను వ్యతిరేకిద్దాం ● సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్నా కూఆ నేటికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు ప్రజా ప్రయోజనాలు నెరవేరకుండా కార్పోరేట్ ప్రయోనాల కోసం పాలకవర్గాలు ఊడిగం చేస్తున్నాయని సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి విమర్శించారు. నాటి పోరాటంలో 8 గంటల పని దినం చేయాలని డిమాండ్ చేస్తు కార్మిక వర్గం తమ ప్రాణాలని అర్పించిందని, కానీ నేటి పాలకులు వారి త్యాగాలను మరిచి కార్మిక వర్గాన్ని కార్పోరేట్ శక్తులకు బానిసలుగా చేస్తున్నారని వీటన్నింటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం సంఘటిత ఉద్యమం నిర్వహించడం ద్వారానే నాటి పోరాట స్ఫూర్తి మేడేను స్ఫూర్తిని నిలబెడతామన్నారు. అమరులను స్మరించుకొని పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గ వ్యతిరేక విధానాలపై పోరాటం చేయడం ద్వారానే మన హక్కులను నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. మే నెల 1వ తేదీన మేడేను, 20వ తేదీన జరిగే సమ్మెను కార్మిక వర్గం జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కీసరి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. అందులో భాగంగా గురువారం ఆటోనగర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో మేడే పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిహెచ్. కృష్ణయ్య, పి.నర్సిరెడ్డి, వెంకటమ్మ, శ్రీ దేవి, దేవీసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పెహల్గామ్ మృతులకు సీనియర్ సిటిజన్స్ నివాళులు

ఉగ్రదాడి మానవత్వానికి తీరని మచ్చ

జస్టిస్ బి. చంద్రకుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకాశ్మీర్ పహల్గామ్‌లో జరిగిన హత్యాకాండ కు నిరసనగా వనస్థలిపురం డివిజన్ పరిదిలోని హస్తినాపురం సెంట్రల్‌లో సీనియర్ సిటజన్స్ గురువారం రాత్రి కొవ్వొత్తులు వెలిగించి మృతులకు నివాళి అర్పించారు. ఇది అత్యంత క్రూరమైన చర్య అని, ఇది మానవత్వానికి తీరని మచ్చ అంటు దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ బి.చంద్రకుమార్, ఎన్వి సుబ్బారాయుడు, ఎస్. సాంబయ్య, కొండారెడ్డి, విఠల్, రాజలింగం, సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి స్పందన అభినందనీయం... తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్, నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: పౌల్ట్రీ రైతులు తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్, నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ మరియు ఇండియన్ పౌల్ట్రీ ఎక్యూప్ మెంట్ మాన్యూఫాక్చర్ అసోసియేషన్ పౌల్ట్రీ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి గురువారం పాలభిషేకం నిర్వహించారు. అంగన్వాడీ పథకం కింద గుడ్ల సరఫరా కేవలం కొంత మంది మధ్యవర్తుల చేతుల్లోకి వెళ్లింది అని తెలిసి ఇ విషయం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ సంప్రదించగా వెంటనే స్పందించి మధ్యవర్తుల చేతికి వెళ్లకుండా వాయిదా వేయాలని తగిన చర్యలు తీసుకావాలని అధికారులను ఆదేశించారు.ఇ విషయం పై త్వరలోనే సమీక్ష నిర్వహించాలని అంగన్వాడీ గుడ్ల సరఫరా భవిష్యత్ లో తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ ద్వారా మరియు పౌల్ట్రీ చిన్న, సన్నకారు రైతుల ద్వారా సరఫరా జరగాలని కోరారు. త ద్వారా పౌల్ట్రీ రైతులకు ఎంతో మేలు కలుగుతుంది ఇంతటి ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కి ఇ రోజు పాలబిషేకం చేయడం జరిగింది అని తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు కాసర్ల మోహన్ రెడ్డి అన్నారు పౌల్ట్రీ పరిశ్రమను తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని బర్డ్ ఫ్లూ, గుడ్ల ధరలు, కోళ్ళ దాన




సంబంధించిన అన్ని విషయాలలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మద్దతుగా నిలిచిందని పౌల్ట్రీ ఇండియా అధ్యక్షులు ఉదయ్ సింగ్ బయాస్ అన్నారు ఇ కార్యక్రమంలో పౌల్ట్రీ ఇండియా ఫౌండర్ అనిల్ ధుమాల్, తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్, నరసింహ రెడ్డి, జనరల్ సెక్రటరీ భాస్కర్ రావు, పౌల్ట్రీ ఇండియా డైరెక్టర్ పొట్లూరి చక్రధర్ రావు, పౌల్ట్రీ రైతులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ ఘటనపై చిన్నారి ఖండన

-ఆరో తరగతి చదువుతున్న వుట్లా కేదార్ రామ్ వీడియో సందేశం



హైదరాబాద్, మేజర్ న్యూస్: జమ్మూ కాశ్మీర్లోని పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో మృాఎతి చెందిన పర్యాటకులకు నివాళి అర్పిస్తూ ఆరో తరగతి చదువుతున్న చిన్నారి వుట్లా కేదార్ రామ్ వీడియో సందేశం ఆకట్టుకుంది. ఆడుకోవాల్సిన సమయం లో దేశం కోసం ఆలోచింపజేసే ఆలోచన అభినందనీయమని పలువురు పేర్కొంటున్నారు. బొట్టు పెట్టుకున్న హిందువు పై దాడి చేసి చంపడం బాధాకరమైన విషయమని, ఆయా కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటువంటి దాడులను ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఇది అత్యంత హేయమైన చర్య అన్నారు. ముష్కరులకు నాగరిక సమాజంలో జీవించే అర్హత లేదన్నారు. ఈ దాడి పట్ల అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్, రష్యా ప్రెసిడెంట్ పూర్తి కూడా ట్విట్టర్ పెట్టినట్టు కేదార్ రామ్ వీడియో లో పేర్కొన్నాడు.

# అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న పి.ఎస్.ఆర్.కే. భగవాన్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: శేరి లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ లో జరిగిన అభివృాఎద్ధి కార్యక్రమాల్లో భగవాన్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పి.ఎస్.ఆర్.కే. భగవాన్ పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీఏసీ చైర్మన్ ఆరికవూడి గాంధీ హాజరై అభివృాఎద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. వివేకానంద నగర్ డివిజన్ లో అభివృాఎద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఈ సందర్భంగా పి.ఎస్.ఆర్.కే భగవాన్ రాజకీయ నేతలను అభినందించారు.కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, నాయకులు సంజీవ రెడ్డి, నాయినేని చంద్రకాంత్, వడ్డేపల్లి దర్శన్, సుఖేష్, చక్రవర్తి, ఫణి, వేణు రావు, వెంకట్ రావు, చంద్రశేఖర్ రెడ్డి, నాని, డాక్టర్ సంతోష్, శర్మ, బాలాజీ, బంగారు బాబు, రాంబాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ....క్యాండిల్ ర్యాలీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ గురువారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మల్కాజిగిరిలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. సాయి నగర్ అనుటెక్స్ చౌరస్తా నుండి మల్కాజిగిరి చౌరస్తా వరకు కొవ్వొత్తులతో శాంతియుత ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ద్వితీయ కుమారుడు మైనంపల్లి శివాంక్ బాబు,మాజీ కౌన్సిలర్లు ఎస్ఆర్ ప్రసాద్, వెంకటేష్, ఇందిరా ప్రియదర్శిని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు బి కే శ్రీనివాస్, గుండా నిరంజన్,పిట్టల శ్రీనివాస్, వివిధ డివిజన్ ల అధ్యక్షులు సంపత్ గౌడ్, పోతుల వినోద్ యాదవ్, ఉమే ష్ సింగ్, బాబు, సత్యనారాయణ, సత్యమూ ర్తి, పిట్టల నాగరాజు, ఫరీద్, మబ్బుబాయ్, రాందాస్ సంతోష్, రఘుయాదవ్, యాదవ్ సురేష్, కుమార్ కన్నమళ్ళ నాగరాజు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు




# మతోన్మాదాన్ని ప్రతి భారతీయుడు నిరసించాలి

## -బిజెపి సీనియర్ నాయకుడు లింగంపల్లి నర్సింగ రావు



అమీర్ పేట,మేజర్ న్యూస్: మతోన్మాదాన్ని ప్రతి భారతీయుడు నిరసించాలని సనత్ నగర్ నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకుడు లింగంపల్లి నర్సింగ రావు స్పష్టం చేశారు.జమ్మూ కాశ్మీరులోని పహల్గాంలో తీవ్రవాదుల చేతిలో మరణించిన హిందువుల కోసం నివాళి కార్యక్రమాన్ని నియోజకవర్గ బిజెపి జాయింట్ కన్వీనర్ ఆకుల మహేశ్ కుమార్ ఆధ్వర్యంలో సనత్ నగర్ డివిజనులోని బికెగూడ జయ భారతి హైస్కూల్ చౌరస్తావద్ద గురువారం నిర్వహించారు.ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన నర్సింగ రావు బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి కొవ్వొత్తులను వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం మాట్లాడుతూ ఇస్లాంను ఆచరించే వారో కాదో తెలుసుకోవడానికి కలిమా చదవాలని, గుర్తులను చూపించాలని తీవ్రవాదులు అడిగి మరి చంపడం మతోన్మాదమే అన్నారు.ఇది మానవత్వానికే మాయని మచ్చగా అభివర్ణించారు. వారి చర్య వల్ల దేశంలోని రెండు ప్రధాన వర్గాల మధ్య నమ్మకం కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు.ఇప్పటికైనా ముస్లిం సమాజం ఇటువంటి దుశ్చర్యల పట్ల మౌనం వీడాలన్నారు.ఎందుకంటే మౌనం కూడా పరోక్షంగా సమర్ధించడమేనని అభిప్రాయపడ్డారు.తమ మధ్యన ఆశ్రయం పొందుతున్న తీవ్రవాదుల సమాచారాన్ని భద్రతా దళాలు,రక్షక భటులకు ఇచ్చి దేశంలో శాంతి నెలకొనేందుకు సహకరించాలని విన్నవించారు.పరస్పర సహకారంతోనే శాంతి నెలకొంటుందని స్పష్టం చేశారు.మతోన్మాద తీవ్రవాద నిర్మూలన కుల,మత,వర్గ,ప్రాంత,భాషా భేదాలకు అతీతంగా ప్రతి భారతీయుడి బాధ్యత అని తెలియజేశారు.

# అయ్యా....! సూపరింటెండెంట్‌గారు....మాకు వద్దు 24 గంటల డ్యూటీలు...

▶▶ మానవత్వంతో స్పందించి మాకు షిఫ్టింగ్ డ్యూటీలు వేసి ఆదుకోండి ▶▶ ఉస్మానియా ఆసుపత్రిలోని ఫార్మసీ-స్టోర్‌లలో విధులు నిర్వహిస్తున్న రెగ్యూలర్-ఆవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆవేదనలు ▶▶ ఉస్మానియా ఆసుపత్రిలోని అన్ని విభాగాల్లో షిఫ్టింగ్ డ్యూటీలు-ఫార్మసీ ఉద్యోగులకు 24 గంటల డ్యూటీలు ఏందుకు వేస్తున్నట్లు? ▶▶ మాపై ఏందుకంతా కక్ష సాధింపు ▶▶ మేమేం పాపం చేశాం సార్లూ






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః అది రెండు తెలుగు రాష్ట్రాల్లోనే అతి పెద్ద ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి,ఎంతో పేరు ప్రఖ్యాతలు గడించిన గొప్ప ఆసుపత్రి....అరుదైన శస్త్ర చికిత్సలకే కేరాఫ్ అడ్రస్‌గా ఎంతో పేరు,ప్రతిష్టలు పొందిన ప్రభుత్వ ఆసుపత్రి. అంతటి పేరు,ప్రఖ్యాతలు గడించిన ప్రభుత్వ ఆసుపత్రిలోని ఫార్మసీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల అవస్థలు వర్ణించలేనివి. ..... ఏకంగా వారునెల రోజుల్లో రెండు సార్లు 24గంటలపాటు విధులు నిర్వహించవల్సిందే. అదే ఈ విభాగంలో షిఫ్టింగ్ విధానాన్ని అమలుచేస్తే,ఒక్కో ఉద్యోగి నెలలో కేవలం ఒక రోజు మాత్రమే 24గంటలపాటు విధులు నిర్వహించవల్సి ఉంటుంది. ఉస్మానియా ఆసుపత్రిలో ఫార్మసీ విభాగానికి ప్రత్యేకంగా సూపర్‌వైజర్ పోస్టు ఖాళీగా ఉండడంవల్లనే, ఫార్మసీ ఉద్యోగులకు ఇబ్బందులు కలుగుతున్నాయని,ఫార్మసీ సూపర్‌వైజర్ ఉంటే,ఆయన పర్యవేక్షణలోనే ఫార్మసీలు విధులను నిర్వహించడమేగాక, వారికి షిప్టింగ్ పద్ధతిలోనే విధులు నిర్వహించే విధంగా తగిన నియమ నిబంధలను పొందుపర్చి అమలుచేసే అవకాశం ఉండేదని తెలిసింది. ఏది ఏమైన పారా మెడికల్ ఉద్యోగులందరు షిప్టింగ్ పద్ధతిలోనే విధులు నిర్వహిస్తుంటే,ఇక్కడి ఫార్మసీ ఉద్యోగులందరు నెలలో రెండు సార్లు 24గంటలపాటు ఆసుపత్రి విభాగంలోనే విధులు నిర్వహించాలంటే ఏన్ని అవస్థలు పడవల్సిందో. ఆ అవస్థలు పడుతున్న వారికే వాస్తవాలు తెలుస్తాయి. పసి పాపలను, వృద్ధులైన తల్లిదండ్రులనుసైతం వదిలిపెట్టి 24 గంటలపాటు ఆసుపత్రిలోనే ఉంటూ విధులు నిర్వహించవల్సిందే. ఇలా ఫార్మసీకి చెందిన 22 మంది ఉద్యోగులు 24 గంటలపాటు విధులు నిర్వహిస్తున్న ఆసుపత్రియే అక్షరాల “ఉస్మానియా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి”. ఫార్మసీ విభాగంలో 22 మంది ఉద్యోగుల్లో ఇద్దరు పురుషులుకాగా, 20 మందిమాత్రం మహిళలు కావడం గమనార్హం. వీరికి రెగ్యూలర్ డ్యూటీతోపాటు వంతులవారిగా నెలలో రెండుసార్లు కచ్చితంగా 24 గంటలపాటు విధులు నిర్వహించవల్సిందే. 24గంటలపాటు విధులు నిర్వహిస్తే, ఆ ఉద్యోగులు మరుసటి రోజు విశ్రాంతి తీసుకుని,రెండో రోజు తిరిగి రెగ్యూలర్ డ్యూటీ చేయవల్సి ఉంటుంది. అసలే ఉస్మానియా ఆసుపత్రిలో రాత్రిపూట ఉండాలంటేనే భయపడతారు. ఆలాంటి ఆసుపత్రిలో మహిళలుకూడ రాత్రిపూట ఒంటరిగా అటు ఓ.పి.సెంటర్‌లో అత్యవసరంగా ఇన్ పేషంట్‌కు కావల్సిన మందులు లేకపోతే, అట్టి మందులను తీసుకువచ్చేందుకు చీకటిలోకూడ ఫార్మసీ మహిళలు ఒంటరిగానే స్టోర్ రూమ్‌లోకి వెళ్ళి మందులు తీసుకురావల్సి ఉంటుంది. ఆ సమయంలో వారివెంట ఏ ఒక్క సెక్యూరిటీ గార్డులుకూడ ఉండరు. ఫార్మసీ ఉద్యోగులు స్టోర్ రూమ్‌లోకి వెళ్ళి మందులు,ఇంజెక్షన్లు తీసుకురావడం,రాత్రిపూట సిలిండర్లు వచ్చినపుడు వాటిని స్టోర్ రూమ్‌లోకి చేరవేయడంతోపాటు సర్జిక ల్ పరికరాలువస్తేకూడ స్టోర్ రూమ్‌లో చేరవేయడంఫార్మసీ ఉద్యోగులమీదే ఉంటుంది. వాస్తవానికి ఉస్మానియా ఆసుపత్రిలోని అన్ని విభాగాల్లో మూడు షిఫ్ట్‌ల్లో ఉద్యోగులు నిత్యం విధులు నిర్వహిస్తుంటారు. ఇక్కడి ఫార్మసీ విభాగంలో అయితే, ఏకంగా ఒక్కో ఉద్యోగి తప్పని సరిగ్గా నెలలో రెండు సార్లు 24 గంటలపాటు విధులు నిర్వహించవల్సి ఉంటుంది. ఫార్మసీ విభాగంలో 24గంటల విధుల నిర్వహణ 2022,ఆగస్టునుంచి ఈ విధానాన్ని ఉస్మానియా ఆసుపత్రిలో అమలు చేయడంవల్ల,ఆనాటినుంచి నేటివరకు 24 గంటల డ్యూటీలు చేయడంవల్ల తరచుగా ఆరోగ్య సమస్యలుకూడ వారిని పట్టిపీడిస్తున్నట్లు విశ్వాసనీయంగా తెలిసింది. నెలలో రెండు సార్లు 24 గంటలపాటు విధులు నిర్వహించడంవల్ల,మరుసటి రోజున పూర్తిగా అలిసిపోవడం,నిద్ర లేమివల్ల ఆరోగ్యం సరిగ్గా లేకపోవడం,మానసిక ఆందోళనలు వారిని పట్టిపీడిస్తున్నట్లు తెలిసింది. ఉస్మానియా ఆసుపత్రిలోని అన్ని విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరు షిప్టింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తుంటే, తమకుమాత్రం అందుకు భిన్నంగా నెలలో రెండు సార్లు 24గంటలపాటు విధులు నిర్వహించే విధంగా కఠిన నిబంధనలు విధించడం ఎంతవరకు సమంజసమని ఫార్మసీ ఉద్యోగులు తమ ఆవేదనను వ్యక్తంచేస్తున్నారు. ఓ.పి.విభాగంలో 10 మందివరకు ఉద్యోగులు ఉదయం9 గంటలనుంచి సాయంత్రం 4.00 గంటలవరకు,స్టోర్ రూమ్‌లో మరో 10 మందివరకు ఉదయం 9.00 గంటలనుంచి సాయంత్రం 4.00 గంటలవరకు విధులు నిర్వహిస్తారు. ఈ సమయంలోనే రోగులకు మందులు అందజేయడంలో పడరానిపాట్లు పడవల్సి ఉంటుంది. తిరిగి సాయంత్రంనుంచి మరుసటి రోజు ఉదయంవరకు విధులు నిర్వహించవల్సి ఉండడంవల్ల,తమ గోడును ఏవరికి విన్నవించినా తమమీద ఏవరుకూడా ఏమాత్రం కనికరించడంలేదని,షిప్టింగ్ విధానంను అమలు చేయకపోవడంవల్ల తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఫార్మసీ ఉద్యోగులు తమ ఆవేదనను వ్యక్తంచేస్తున్నారు. తమ న్యాయమైన సమస్యను మానవతాధృక్పథంతో ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గారు స్పందించి, ఫార్మసీ విభాగంలో ఖాళీగానున్న ఫార్మసీ సూపర్‌వైజర్ పోస్టును వెంటనే భర్తీచేసి,వారి పర్యవేక్షణలోనే తమకు షిప్టింగ్ పద్ధతిని పూర్తిస్థాయిలో అమలుచేసి,తమను ఆదుకోవాలని వారు విన్నవించుకుంటున్నారు.

# బేగంపేట్‌లో రూ. 1కే గ్రాము ఆర్గానిక్ ఐస్ క్రీమ్, కొత్త ఔట్ లెట్ ప్రారంభించిన ఐస్ బర్గ్

## ముఖ్య అతిథిగా హాజరై ఐస్ క్రీం రుచులు ఆస్వాదించిన ఆర్పీ పట్నాయక్

హైదరాబాద్, మేజర్ న్యూస్ : మన దేశంలోనే మొట్టమొదటి, ఏకైక ఆర్గానిక్ క్రీమరీ అయిన ఐస్‌బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ తన సేవలను విస్తరించింది. గురువారం హైదరాబాద్ బేగంపేట్ లో మూడో ఔట్ లెట్ ను గ్రాండ్ గా ఓపెన్ చేసింది. స్టోర్ ప్రారంభోత్సవానికి సినీ సంగీత దర్శకుడు, సింగర్, నటుడు ఆర్పీ పట్నాయక్, కె. సత్యనారాయణ – అసిస్టెంట్ పోలీస్ కమిషనర్, మాధాపూర్ ట్రాఫిక్ డివిజన్, సైబరాబాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. టి.నర్సింగ రావు (ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ – రాంగోపాల్ పేట్ పీఎస్), పి. పాపయ్య (ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్– బేగంపేట్ (ట్రాఫిక్ పీఎస్), జర్నలిస్ట్ స్వప్న గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఐస్ బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ ఫౌండర్ సుహాస్ తో పాటు పలువురు ప్రముఖులు ఓపెనింగ్ సెరిమొనీకి హాజరయ్యారు.

ఐస్‌బర్గ్ ఆర్గానిక్ ఐస్‌క్రీమ్స్ 2013 నుంచి ఆర్గానిక్ ఐస్ క్రీం ఇండస్ట్రీలో అగ్రగామిగా ఉంది. 2018లో ఈ బ్రాండ్ పూర్తిగా ఆర్గానిక్ విధానంలోకి మళ్లింది. ఏ2 దేశీ ఆవు పాలు, ఆర్గానిక్ యెల్లో బటర్ తో పాటు సహజసిద్ధమైన తీపి పదార్థాలైన ధాగా మిశ్రీ, కొకనట్ షుగర్, బెల్లం వంటి వాటితో రుచికరమైన మనసుదోచే ట్రీట్ ను అందిస్తోంది. గోంధ్ గమ్ %డ% గ్వార్ గమ్ తో పేటెంట్ పొందిన ప్రిజర్వేటివ్–రహిత ఫార్ములాతో ఐస్ బర్గ్ ప్రతి స్కూప్ లో అత్యంత నాణ్యమైన, ఆరోగ్యకరమైన టేస్ట్ ను ఆస్వాదించొచ్చు. ఇక, బేగంపేట్ లోని కొత్త ఔట్ లెట్ లో ఐస్‌బర్గ్.. ఒక రూపాయికే గ్రాము ఆర్గానిక్ ఐస్ క్రీమ్ ను అందిస్తోంది. హైదరాబాద్ లో ఇలాంటి కాన్సెప్ట్ ఇంతక ముందు కేపీ ఎచ్ బి స్టోర్ ద్వారా ఐస్ బెర్గ్ కంపెనీ తీసుకురావడం విశేషం..! ప్రీమియం నట్స్, డీహైడ్రేటెడ్ ఫ్రూట్స్, ఆర్గానిక్ సిరప్ లతో పాటు 40కి పైగా ఆర్గానిక్ టాపింగ్స్ తో కస్టమర్లకు మధురానుభూతిని కలిగిస్తోంది ఈ ఔట్ లెట్..! డెత్ బై చాక్లెట్ సండేస్, ఆర్టిసానల్ ఐస్ క్రీం కేక్స్ వంటి సిగ్నేచర్ ఆఫర్ లు ఇప్పటికే హైదరాబాదీ లను అమితంగా ఆకట్టుకున్నాయి. ఈ సక్సెస్ ఇచ్చిన స్పూర్తితో ఐస్‌బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్... బేగంపేట, కేపీహెచ్ బీ ఔట్ లెట్స్ లో లగ్జరీ లాంజ్ కాన్సెప్ట్ తో డెజర్ట్ రుచుల అనుభూతిని మరింత మెరుగుపర్చేందుకు సిద్ధమైంది. దీనికి బేగంపేట్ లోని కొత్త ఔట్ లెట్ వేదికగా మారింది. పూర్తి ప్రీమియం యాంబియన్స్ తో వరల్డ్ క్లాస్ ఆర్గానిక్ ట్రీట్స్ ను అందించేందుకు రెడీగా ఉంది. వంద మందికి పైగా సేంద్రీయ రైతులతో ఐస్‌బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ తో భాగస్వామి అయింది. వారు అందించే అత్యుత్తమ పదార్థాలను మాత్రమే సేకరిస్తోంది. దీనివల్ల ప్రతీ బైట్ లో నాత్యతతో పాటు మంచి రుచిని పొందొచ్చు. బేగం పెట్ లో కొత్త స్టోర్ ఐస్‌బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ విస్తరణలో మరో ముందడుగుగా నిలిచింది. ఆర్గానిక్ ఎక్స్ లెన్స్ ఆవిష్కరణ, వృద్ధిలో కీలక మైలురాయిగా మారింది.

# కశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో పర్యాటకుల మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన టి.జి.ఓ.లు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః కశ్మీర్ అనంత్‌నాగ్ జిల్లాలోని పహెల్గామ్‌లో పర్యాటకులమీద,ఉగ్రవాదులు కొనసాగించిన పాశవిక దాడిని,నరమేధాన్ని టి.జి.ఓ.సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు గురువారం నాంపల్లిలోని టి.జి.ఓ. ప్రధాన కార్యాలయంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం టిజివో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి ఏనుగు సత్యనారాయణ,అసోసియేట్ ప్రెసిడెంట్ బి. శ్యామ్,హదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణా యాదవ్,ఆర్.ఆర్. జిల్లా అధ్యక్షులు డా. కె. రామారావ, శీరీష, లక్ష్మణ్‌గౌడ్,ఆక్తర్‌అలీ,రాఘవేందర్ రాజ్,దేవేందర్,డా. ఉమా శ్రీనివాస్, డా. నరసింహ,డా. ఆశోక్‌లు మాట్లాడుతూ పర్యాటకులమీద దాడి దేశ ప్రతిష్టను,భిన్నత్వంలో ఏకలత్వం వాసరసత్వంతో జీవిస్తున్న ప్రజల సామరస్యత సహజీవన విలువకు విఘాతం కలిగించే చర్యగా వారు అభివర్ణించారు. దేశ,విదేశీ పర్యాటకులకు ఎంతో ఆహ్లాదాన్ని ,ఆనందానిఇ్న ఇచ్చే స్వర్గ ధామంగా నిలిచే కశ్మీర్‌లో ఇలాంటి సంఘటనలకు చోటు చేకుండా చేయాలన్నారు. ప్రపంచ జ్యోతి,శాంతిదూత బుద్ధుడు బోదించిన కరుణ ,దయ జానాలతో ఆనాడు ఆశోక చక్రవర్తి కాశ్మీరాన్ని నిర్మించారని,ఇది భారత ప్రజల సమిష్టి సంపద అన,కుల,మతాలకు అతీతంగా ఆపురూపంగా కాపాడుకోవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. శాంతియుత సహజీవనంకు ఇబ్బందులు కలిగించే ఉగ్రవాద ముఠాల మూలాలలను దెబ్బతీయాలని కోరుతూ ,చనిపోయిన వారి ఆత్మలకు తగిన శాంతిని చేకూర్చాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారందరు రెండు నిమిషాలపాటు మౌనంను పాటించారు.

# ఉస్మానియా ఆసుపత్రికి విచ్చేసిన అమెరికాకు చెందిన స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ సమావేశ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అమెరికా దేశానికి చెందిన స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీకి చెందిన ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అమెరికాకు చెందిన టూ వెరీ ఇన్‌ఫర్మేటివ్ లెక్చర్సలు హాజరయ్యారు. ఈ సమావేశంలో పలువురు గ్రాడ్యుయేట్లు,నర్సింగ్ స్టూడెంట్లు,ప్యాకల్టీ,అడ్మినిస్ట్రేటర్స్‌లు పాల్గొని,ఈ సమావేశంలో ప్రధానంగా ప్రిషిషన్ హెల్త్ వయా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే అంశంపై యూనివర్సిటీ ప్రొ. ఎం.డి.మ్యాథ్యూ స్ట్రేలో,కేరింగ్ పర్ ఏమర్జెన్సీ నౌ అండ్ ఇన్‌టూ ద ఫ్యూచర్ అనే అంశంపై యూనివర్సిటీ ఎం.డి.అసోసియేట్ ప్రొ. పీటర్ ఆక్కేర్‌లు ప్రత్యేకంగా ఈ అంశాలపై విశ్లేషించారు. వీరితోకల్సి ఎ.ఎం.ఎల్.సి అండ్ ఈ.ఎం.ఆర్.ఐ. డైరెక్టర్ డా.జి.వి. రమణ,సీనియర్ ఆనస్థిషియన్ డా. రాజ నర్సింగ్‌రావులుకూడ ఆసుపత్రిని సందర్శించారు. వీందరిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ ప్రత్యేకంగా సత్కరించి,అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్.ఎం.ఓ.-1 డా. జయకృష్ణ,ఆర్.ఎం.ఓ.లు డా. శంకర్,డా. జాఫర్ హాష్మీ,డా. విజయ్ భాస్కర్,డా. మునవర్,డా. కవితతోపాటు ప్యాకల్టీ డా. మనీషా సహాయ్,డా. అభిమన్యు సింగ్,డా. చంద్రశేఖర్,డా. శ్రీకాంత్,డా. నీలవేణి, డా. కిరణ్మయి,పోస్టు గ్రాడ్యుయేట్ స్టూడెంట్లు,నర్సింగ్‌స్కూల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పారదర్శక సమర్థవంతమైన భూ లావాదేవీల నిర్వహణ వేదికగా భూభారతి..

## ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన నరెడ్కో




హైదరాబాద్, మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి: తెలంగాణలో పారదర్శకమైన, సమర్థవంతమైన భూపాలనా వ్యవస్థ దిశలో భూభారతి కార్యక్రమం ఒక పెద్ద ముందడుగు అని నరెడ్కో తెలంగాణ ప్రెసిడెంట్ విజయ సాయి మేకా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిల్డ్ నౌ అప్లికేషన్ కూడా భవనాలు, లేఅవుట్ల ఆమోదాన్ని స్ట్రీమ్ లైన్ చేయనుంది. ఇది డెవలపర్లకు ప్రాజెక్టుల అమలును మరింత సులభతరం చేయనుంది అన్నారు. ఈ కార్యక్రమం డెవలపర్లు, ఇన్వెస్టర్లు, కొనుగోలు దారులు అందరికీ ఒకే విధంగా తిరుగులేని విలువను అందించగలదని నరెడ్కో తెలంగాణ విశ్వసిస్తోంది. ఈ విధమైన ప్రగతిశీలక సంస్కరణ యొక్క ప్రయోజనాలను గరిష్ఠస్థాయిలో రియల్ ఎస్టేట్ రంగం పొందేం దుకు వీలుగా ప్రభుత్వంతో కలసి పని చేసేందుకు నరెడ్కో తెలంగాణ కట్టుబడి ఉందన్నారు. భవన నిర్మాణ అనుమతుల ఆమోద ప్రక్రియను వేగవంతం చేయడంలో బిల్డ్ నౌ అప్లికేషన్ విప్లవాత్మకమైంది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పట్టణాభివృాఎద్ధి విభాగం ఆమోదాల ప్రక్రియలో ఇది మరొక మైలు రాయి కానుంది. త్వరలోనే ఇతర రాష్ట్రాలు కూడా ఈ విధమైన భవన నిర్మాణ ఆమోదాల విధానాన్ని అను సరిస్తాయి. మిస్సింగ్ సర్వే నంబర్లు, లేఅవుట్లను ఓపెన్ ల్యాండ్స్ గా చూపెట్టడం, నిషేధిత జాబితాలో సర్వే నంబర్లను తప్పుగా జాబితా చేయడం వంటి మరెన్నో సమస్యలను, డెవలపర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను భూభారతి పోర్టల్ పరిష్కరించగలదని నరెడ్కో తెలంగాణ ఆశిస్తోంది. భూభారతి, బిల్డ్ నౌ అనేవి తెలంగాణ రాష్ట్రంలో మరీ ముఖ్యంగా గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగ సుస్థిర అభివృాఎద్ధి, పారదర్శక, ప్రపంచస్థాయి మౌలిక వసతులు, సులభంగా వ్యాపారం చేయగలగడం, ప్రణాళికాబద్ధమైన పట్టణ విస్తరణకు సంబంధించి రాష్ట్రం యొక్క విస్తృాఎత ఆశయానికి అనుగుణంగానే ఈ కార్యక్రమం ఉంది. మౌలిక వసతుల మెరుగుదల, అన్ని దిశల్లో మెట్రో విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్, నాలుగో నగరం అభివృాఎద్ధి, నూతన 350 కి.మీ. రీజనల్ రింగ్ రోడ్ అనేవి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐదు డెవలప్మెంట్ ఇన్షియేటివ్స్ గా ఉన్నాయి. వీటి కోసం రూ. 10,000 కోట్లను కేటాయించారు. ఈ ఐదు అభివృాఎద్ధి కార్యక్రమాలకు ఎంతగానో అవసరమైన ప్రాధాన్యాన్ని తెలంగాణ ప్రభుత్వం ఇవ్వగలదని నరెడ్కో తెలంగాణ ఆశిస్తోందని. అది రాబోయే కాలంలో రియల్ ఎస్టేట్, జీడీపీ, పర్యాటక అభివృా ఎద్ధికి ఎంతో దోహదపడగలదని నరెడ్కో తెలంగాణ భావిస్తోందని తెలిపారు. భూభారతి పోర్టల్ బిల్డ్నౌ అప్లికేషన్ను అమలు చేస్తున్నందుకు నరెడ్కో తెలంగాణ సంస్థ ప్రభుత్వానికి కృాఎతజ్ఞతలు తెలిపింది. ప్రత్యేకించి గ్రామీణ, సెమీ అర్బన్ మార్కెట్లలో. పట్టణ కేంద్రాల పరిధులకు మించి రియల్ ఎస్టేట్ రంగం విస్తరించేందు కు తోడ్పడుతుంది. ఈ పోర్టల్ ను మెరుగుపర్చడంలో, ల్యాండ్ డిజిటలైజేషన్, వెరిఫికేషన్, ల్యాండ్ పూలింగ్ వంటి రంగాల్లో పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యాలను అన్వేషించడంలో ప్రభుత్వంతో కలసి పని చేసేందుకు నరెడ్కో తెలంగాణ సర్వసన్నద్ధంగా ఉన్నట్లు తెలిపింది. ఈ కార్యక్రమంలో నరెడ్కో తెలంగాణ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం : కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని, తెలంగాణ రాష్ట్రంలో అభివృాఎద్ధి, సంక్షేమం రెండు కళ్లలా కాంగ్రెస్ ప్రభుత్వం ముందు కెళ్తోందని కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారీ కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజల సంక్షేమంలో తోడ్పడతానన్నారు. పలు సమస్యలపై వచ్చిన నియోజకవర్గం ప్రజల స్థానిక సమస్యలు పరిష్కరించడానికి కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా



సంఘాలు, ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉపాధి పొందడంతో పాటు మరో నలుగురుకి ఉపాధి చూపించాలి : ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : యువకులు ఉద్యోగాల కోసం నిరీక్షిస్తూ సమయాన్ని వృాఎథా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాల్లో రాణిస్తూ, తాము ఉపాధి పొందడంతో పాటు మరో నలుగురుకి ఉపాధి చూపించిన వారు అవుతారని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. గురువారం కొంపల్లిలోని రాయిచందని మాల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫన్నెల్ హిల్ క్రీమీ ని బిఆర్ఎస్ పార్టీ విప్, స్థానిక ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, విప్ గంప గోవర్ధన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అద్వితీయమైన, టేస్టీ రుచి ఫన్నెల్ హిల్ క్రీమీ తోనే ప్రారంభం కావాలని అన్నారు. నేటి యువత ఉద్యోగ అన్వేషణ కాకుండా వ్యాపారం వైపు అడుగులు వేయడం శుభపరిణామం అని అన్నారు. అనంతరం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యఅతిథులను నిర్వాహకులు పుష్పగుచ్ఛం, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, నిర్వాహకులు లోయపల్లి నర్సింగ్ రావు, ధర్మ తేజ, మనీషా, సాయి చరణ్, భవిత్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భద్రతకు భంగం...

- అఘాయిత్యాల పై కేంద్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలి
- పహల్గామ్ దాడిని ఖండిస్తూ..
- నిరసన తెలిపిన బిఆర్ఎస్ నేతలు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 24): మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్ పేట్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాశ్మీర్లోనీ పహల్గామ్ లో జరిగిన అమానుష ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ భారత రాష్ట్ర సమితి నేతలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ దాడిలో 26 మంది అమాయకులు ఉగ్రవాదుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన ఘటన ప్రజాస్వామ్యానికి మచ్చలా తయారు అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. అమరులైన వారికి ఘనంగా నివాళులు అర్పిస్తూ వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి నాయకులు మాట్లాడుతూ...దేశ భద్రతకు భంగం కలిగించే ఇటువంటి అగాయిత్యాలపై కేంద్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇలాంటి దోషులను కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎ. భూపాల్ రెడ్డి, దిప్లా చౌహన్, సునీత బాలరాజ్, విజయలక్ష్మి, రజాక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బాలరాజు, యాదిరెడ్డి, సిద్దాల బీరప్ప, మదారి రమేష్, యాదగిరి చారి, మోహన్ నాయక్, అర్జున్, జంగయ్య, సుదర్శన్, సుర్విలత, శేఖర్ గౌడ్, సింగం రాజు, సాలయ్య, సాయి, హాతిరామ్, పవన్ జగన్ రెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటీయు ఆధ్వర్యంలో మేడే పోస్టర్ ఆవిష్కరణ



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్24): మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సిఐటియు బాలాపూర్ మండల కమిటీ అధ్యక్షులు దాసరి బాబు ఆధ్వర్యంలో కార్మికుల హక్కులకు నాంది పలికిన మే డేను జయప్రదం చేయాలని గురువారం వాల్ పోస్టర్ ను మీర్ పేట్ కార్యాలయం ముందు ఆవిష్కరించారు. సందర్భంగా కామ్రేడ్స్ మాట్లాడుతూ... 8 గంటల పని అమలు కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకుందాం అన్నారు. కార్మికులకు నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై పోరాడి, కార్మికులకు కనీసం వేతనం 26,000 ఇతర సదుపాయాల కొరకు ఉద్యితమన్నారు. వారానికి ఐదు రోజులు పని దినముల కోసం ఐక్యమవుదాం, ఈసీఐ పీఎఫ్ అమలు చేయాలని కోరుదామన్నారు. కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు యాదగిరి చారి, ధనుజయ్, మీర్ పేట్ కార్మికులు, సూపర్వైజర్లు బాలకృష్ణ, రాజు, రాజిరెడ్డి, నరసింహ, సిహెచ్ యాదయ్య, నాగరాజు, ప్రభాకర్, నరసింహ,బి. రవి, సత్తయ్య, శ్రీధర్, బి. నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ టూరిస్టులపై ఉగ్రదాడి హేయమైన చర్య

-బిజెపి మండల అధ్యక్షులు పెద్దయ్య యాదవ్



మాడ్గుల, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 24): అమాయక టూరిస్టులపై ఉగ్రవాదుల పాశవిక దాడిని ప్రతిఒక్కరు ఖండించాలని భారతీయ జనతాపార్టీ మాడ్గుల మండల అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్య యాదవ్ అన్నారు. భారత్ లో విద్రోహ చర్యలకు పాల్పడే ముష్కర మూకలను ప్రభుత్వం తక్షణమే ఉరితీయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన టూరిస్టుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ బిజెపి ఆధ్వర్యంలో గురువారం మాడ్గుల మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలిలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి గ్రామపంచాయతి కార్యాలయం వరకు టెర్రరిజం డౌన్ డౌన్ , భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసి మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు గౌని మల్లేష్ గౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు కడారి జంగయ్య యాదవ్, మాదాసు వెంకటయ్య గౌడ్, బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు పాలకూర్ల రఘుపతిగౌడ్, జమలాపురం రాంకిషన్, దామర్ల అశోక్, ఇరివెంటి భూపేష్ చారి, బెల్లంకొండ కృష్ణ, భాస్కర్ నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.